తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



ఎడిటర్ : గద్దం నారాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

శుక్రవారం

20 డిసెంబర్ 2024

సంపుటి : 02

సంచిక : 182

పేజీలు : 12

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna





## మార్చి 21 నుంచి పది పరీక్షలు

- ఏప్రిల్ 4 వరకు నిర్వహణ
- గ్రేడింగ్ విధానం రద్దు
- విద్యార్థులకు మార్కులతోనే మెమోలు
- టైంటేబుల్ విడుదల

**తరంగాలు హైదరాబాద్**

రాష్ట్రంలో పదోతరగతి వార్షిక పరీక్షలు వచ్చే ఏడాది మార్చి 21 నుంచి ప్రారంభం కానున్నాయి. ఏప్రిల్ నాలుగో తేదీ వరకు ఈ పరీక్షలు జరుగుతాయి. ఈ మేరకు ప్రభుత్వ పరీక్షల విభాగం

-మిగతా 2 లో



## అమిత్ వ్యాఖ్యలపై రగడ

- దేశవ్యాప్తంగా వెల్లువెత్తుతున్న నిరసనలు
- ఎన్డీఏలోనూ అసంతృప్తి
- ఇంతకీ నితీశ్, చంద్రబాబు దారెటు..!

**తరంగాలు న్యూఢిల్లీ**

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురించి కేంద్రహెూం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలు అటు ఎన్డీఏలోనూ..ఇటు జనంలోనూ కలకలంరేపు తున్నాయి. మతవిభజన రాజకీయాలతో హిందూత్వ ఎజెండా అమలు చేస్తున్న బీజేపీకి అమిత్‌షా

-మిగతా 2 లో



## హెూంమంత్రి వ్యాఖ్యలపై మీ వైఖరేమిటి?

నితీష్, చంద్రబాబును ప్రశ్నిస్తూ కేజ్రీవాల్ లేఖ

**న్యూఢిల్లీ తరంగాలు**

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురించి హెూం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై మీ వైఖరేమిటో చెప్పాలని బిజెపి మిత్రపక్షాలైన తెలుగుదేశం, జెడియు పార్టీలను ఆప్ అధినేత, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సూటిగా ప్రశ్నించారు.

-మిగతా 2 లో

# ఓఆర్ఆర్ టెండర్లపై సిట్

## అసెంబ్లీలో సీఎం రేవంత్ ప్రకటన



- అవినీతి అక్రమాలను వెలికి తీస్తాం
- బీఆర్ఎస్ అప్పనంగా టెండర్‌దారులకు అప్పగించిందంటూ వ్యాఖ్య
- హరీశ్‌రావు కోరిక మేరకు ఏర్పాటు చేస్తున్నట్టు వెల్లడి

**తరంగాలు హైదరాబాద్**

ఔటర్ రింగు రోడ్డు (ఓఆర్ఆంటడర్లపై విచారణకు ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)ను ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శాసనసభలో ప్రకటించారు. బీఆర్ఎస్ సభ్యుడు తన్నీరు హరీశ్‌రావు కోరిక మేరకు, సభ్యులందరి ఆమోదంతో ఈ విచారణకు ఆదేశిస్తున్నట్టు ఆయన తెలిపారు. మంత్రివర్గంలో చర్చించి, విధి విధానాలను రూపొందిస్తా మని చెప్పారు. గురువారం అసెంబ్లీలో సీఎం మాట్లాడుతూ ఓఆర్ఆర్‌పై హరీశ్‌రావు

-మిగతా 2 లో



## సంక్రాంతి తర్వాత కొత్త రేషన్‌కార్డులు

- ఒకట్రెండు నెలల తర్వాత సన్నబియ్యం ఇస్తాం నగదు బదిలీ ప్రక్రియను మేం అమలు చేయం
- రేషన్‌డీలర్ల సమస్యల పరిష్కారం, ఇన్సూరెన్ సౌకర్యంపై పరిశీలిస్తున్నాం : మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్**

రాష్ట్రంలో అర్హులందరికీ సంక్రాంతి తర్వాత కొత్త రేషన్‌కార్డులను ఇవ్వబోతున్నట్టు శాసనసభ సాక్షిగా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రకటించారు. ఒకట్రెండు నెలల తర్వాత రేషన్ కార్డులపై సన్నబియ్యాన్ని ఇస్తామని చెప్పారు. లబ్దిదారులకు నగదు

-మిగతా 2 లో

## అక్రమ నిర్మాణాలపై చర్యలేవి?

- జీహెచ్‌ఎంసీ కమిషనర్‌కు హైకోర్టు ప్రశ్న

**హైదరాబాద్**

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్‌ఎంసీ) పరిధిలో అక్రమ నిర్మాణాలపై అధికారులు నాన్చుడి వైఖరిని ఎందుకు అనుసరిస్తున్నారని హైకోర్టు ప్రశ్నించింది. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఫిర్యాదు చేస్తే అధికారులు పట్టించుకోవడం

-మిగతా 2 లో





## రాత్రి 11 గంటల వరకు కొనసాగిన అసెంబ్లీ

- మున్సిపాల్టీ సవరణ బిల్లు, పంచాయతీరాజ్ సవరణ బిల్లుకు ఆమోదం
- సభ శుక్రవారానికి వాయిదా
- నేడు భూ భారతిపై చర్చ

**హైదరాబాద్**

విమర్శలు, ప్రతి విమర్శలు, ఆరోపణలు, ప్రత్యారోపణల నడుమ రాష్ట్ర శాసనసభ గురువారం రాత్రి 11 గంటల వరకూ కొనసాగింది. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ప్రతిపాదించిన మున్సిపాల్టీ సవరణ బిల్లు,

-మిగతా 2 లో

# కేటీఆర్‌పై ఎఫ్ఐఆర్



- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌పై నాలుగు కేసులు
- ఫార్ములా-ఈ కార్ రేసింగ్ కేసులో ఏసీబీ నమోదు
- ఐఏఎస్ అరవింద్ కుమార్, హెచ్‌ఎండీఏ మాజీ సీఈఓ బీఎల్ఎన్ రెడ్డిల పైనా
- ఏసీబీ కోర్టుకు ఎఫ్ఐఆర్ సమర్పించిన దర్యాప్తు అధికారులు

**తరంగాలు హైదరాబాద్**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌పై ఏసీబీ అధికారులు ఫార్ములా-ఈ కార్ రేసింగ్‌కు సంబంధించి నాలుగు కేసులను నమోదు చేశారు. కేటీఆర్‌తో పాటు అప్పటి హెచ్‌ఎండీఏ కమిషనర్, సీనియర్ ఐఏఎస్ అధికారి, ప్రస్తుత ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్, హెచ్‌ఎండీఏ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డిల పైనా కేసులు నమోదయ్యాయి.

-మిగతా 2 లో



తరంగాలు Tharangalu Daily News Paper RNI . TELTEL / 2022 / 83463

# మార్చి 21 నుంచి పది పరీక్షలు

(మొదటి తరువాయి)

సంచాలకులు ఎ కృష్ణారావు గురువారం టైంటేబుల్‌ను విడుదల చేశారు. పదోతరగతి పరీక్షలు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు జరుగుతాయని తెలిపారు. ఈ టైం టేబుల్ రెగ్యులర్, ప్రయివేటు విద్యార్థులకు వర్తిస్తుందని పేర్కొన్నారు. ప్రస్తుత విద్యాసంవత్సరంలో పదో తరగతి విద్యార్థులకు ఆరు పేపర్లకు ఏడు సబ్జెక్టులతో పరీక్షలను నిర్వహిస్తున్నట్టు వివరించారు. గతంలో జనరల్ సైన్స్ పేరుతో ఫిజికల్ సైన్స్, బయలాజికల్ సైన్స్ సబ్జెక్టులకు ఒకేరోజు పరీక్ష నిర్వహించే వారు. విద్యార్థులకు అసౌకర్యం కలుగుతుందనే అభిప్రాయం రావడంతో దాన్ని అధికారులు గ్రహించి ఆరు పేపర్లకు ఏడు పరీక్షలను నిర్వహించాలని నిర్ణయించారు. దీంతో ఫిజికల్ సైన్స్, బయలాజికల్ సైన్స్ సబ్జెక్టులకు వేర్వేరు పరీక్షలను నిర్వహిస్తామని పేర్కొన్నారు. అయితే ఆ రెండు సబ్జెక్టులనూ ఒకే పేపర్‌గా పరిగణిస్తామని స్పష్టం చేశారు. పదోతరగతి వార్షిక పరీక్షల నిర్వహణకు సంబంధించి ప్రస్తుత విద్యాసంవత్సరంలో సంస్కరణలు చేపట్టిన విషయం తెలిసిందే. పదో తరగతి వార్షిక పరీక్షల్లో 24 పేజీల బుక్‌లెట్‌ను ఇచ్చే విధానం అమల్లోకి రానుంది. అయితే ఫిజికల్ సైన్స్, బయలాజికల్ సైన్స్ పేపర్లకు మాత్రం 12 పేజీల చొప్పున బుక్‌లెట్‌లను ఇస్తారు. 20 ఇంటర్నల్ మార్కులను ఎత్తివేస్తున్నట్టు రాష్ట్ర ప్రభుత్వం తొలుత ప్రకటించింది. విద్యాసంవత్సరం మధ్యలో మార్పులు చేయడంపై వ్యతిరేకత రావడంతో రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తగ్గింది. ప్రస్తుత విద్యాసంవత్సరంలో పాత పద్ధతిలోనే పదో తరగతి పరీక్షలను నిర్వహిస్తామని స్పష్టం చేసింది. 20 ఇంటర్నల్ మార్కులుంటాయని తెలిపింది. దీంతో 80 మార్కులకే వార్షిక పరీక్షలను నిర్వహిస్తామని పేర్కొంది. వచ్చే విద్యాసంవత్సరం (2025-26) నుంచి 20 ఇంటర్నల్ మార్కులను ఎత్తివేస్తున్నట్టు ప్రభుత్వం ప్రకటించింది. దీంతో వచ్చే విద్యాసంవత్సరంలో పదో తరగతి వార్షిక పరీక్షలు వంద మార్కులకు జరుగుతాయి. గ్రేడింగ్ విధానం రద్దు విషయంలో ఎలాంటి మార్పు లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. ప్రస్తుత విద్యాసంవత్సరం నుంచే గ్రేడింగ్ విధానం ఉండదు. పదో తరగతి విద్యార్థులకు మార్కులతోనే మెమోలు ఇస్తారు.

పదోతరగతి పరీక్షల టైంటేబుల్

(ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు)

తేదీ సబ్జెక్టు

21.03.2025 ఫస్ట్ లాంగ్వేజ్ (గ్రూప్-ఎ)
(శుక్రవారం) ఫస్ట్ లాంగ్వేజ్ పార్ట్-1 (కాంపొజిట్ కోర్స్)
(ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.50 వరకు)
ఫస్ట్ లాంగ్వేజ్ పార్ట్-2 (కాంపొజిట్ కోర్స్)
(ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.50 వరకు)
22.03.2025 సెకండ్ లాంగ్వేజ్
(శనివారం)
24.03.2025 థర్డ్ లాంగ్వేజ్ (ఇంగ్లీష్)
(సోమవారం)
26.03.2025 మ్యాథమెటిక్స్
(బుధవారం)
28.03.2025 సైన్స్
(శుక్రవారం) (పార్ట్-1 ఫిజికల్ సైన్స్)
29.03.2025 సైన్స్
(శనివారం) (పార్ట్-2 బయలాజికల్ సైన్స్)
02.04.2025 సోషల్ స్టడీస్
(బుధవారం)
03.04.2025 ఓఎస్ఎస్‌సి మెయిన్ లాంగ్వేజ్
(గురువారం) పేపర్-1 (సంస్కృతం, అరబిక్)
ఎస్ఎస్‌సి ఒకేషనల్ కోర్స్ (థియరీ)
(ఉదయం 9.30 నుంచి 11.30 వరకు)
04.04.2025 ఓఎస్ఎస్‌సి మెయిన్ లాంగ్వేజ్
(శుక్రవారం) పేపర్-2 (సంస్కృతం, అరబిక్)

# అక్రమ నిర్మాణాలపై చర్యలేవి?

(మొదటి తరువాయి)

లేదని తప్పుపట్టింది. దీంతో ప్రజలు కోర్టులను ఆశ్రయిస్తున్నారని చెప్పింది. అనుమతి లేని నిర్మాణాలపై చర్యలు తీసుకోకుండా ఎందుకు రాజీ పడుతున్నారని ప్రశ్నించింది. టోలిచౌకిలో కూల్చివేతలపై దాఖలైన పిటిషన్‌పై జస్టిస్ లక్ష్మణ్ గురువారం విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా జస్టిస్ పైన పేర్కొన్న విధంగా ప్రశ్నించారు. విచారణకు జీహెచ్ఎంసీ కమిషనర్ స్వయంగా హాజరయ్యారు. తాను, జీహెచ్ఎంసీ కేసును రాజీ చేసుకున్నామని పిటిషనర్ చెప్పడాన్ని తప్పుపట్టింది. ఈనెల 22లోగా జీహెచ్ఎంసీ తీసుకున్న చర్యలపై నివేదిక ఇవ్వాలని ఆదేశించింది.

**మోహన్‌బాబుకు లభించని ఊరట**

మంచు మోహన్‌బాబు, ఆయన కొడుకు మనోజ్ మధ్య వివాదంపై కవరేజీకి వెళ్లిన విలేకరిపై దాడి చేసిన కేసులో ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరించింది. తదుపరి విచారణ ఈ నెల 23న జరిగే వరకు ముందస్తు బెయిల్ ఇవ్వాలన్న ఆయన లాయర్ వినతిని తిరస్కరించింది. ఇరుపక్షాల వాదనలు గురువారం పూర్తయ్యాయి. మోహన్‌బాబు దుబారు పారిపోయారని విలేకరి తరఫు లాయర్ చెప్పడంపై స్పందించిన హైకోర్టు, మోహన్‌బాబు ప్రయాణ వివరాలతో శుక్రవారం అఫిడవిట్ వేయాలని చెప్పింది.ట

**ఫోన్‌ట్యాపింగ్ నిందితుడి కేసులో వాదనలు**

ఫోన్ ట్యాపింగ్ కేసు నిందితుడు అదనపు రిటైర్డు ఎస్పీ ఎన్.భుజంగరావుకు మధ్యంతర బెయిల్ ఇవ్వాలనే పిటిషన్‌పై గురువారం హైకోర్టులో వాదనలు జరిగాయి. ఇప్పటికే దర్యాప్తు పూర్తయినందున మధ్యంతర బెయిల్ ఉత్తర్వులను కొనసాగించాలని ఆయన లాయర్ కోరారు. అనారోగ్యంతో ఉన్నారని చెప్పారు. బెయిల్ ఇస్తే కేసుపై ప్రభావం పడుతుందని పోలీసుల వాదన. బెయిల్ ఇస్తే సాక్ష్యాధారాలు తారుమారు అవుతాయని చెప్పారు. శుక్రవారం వాదనలు జరగనున్నాయి.

# కేటీఆర్‌పై ఎఫ్ఐఆర్

(మొదటి తరువాయి)

ఏసీబీ నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లో ఏ1గా కేటీఆర్, ఏ2గా అరవింద్ కుమార్, ఏ3గా బీఎల్ఎన్ రెడ్డి ల పేర్లను చేర్చారు. అలాగే, ఫార్ములా-ఈ కార్ రేసింగ్‌కు సంబంధించి భాగస్వాములైన దాదాపు నాలుగు కంపెనీల పేర్లను కూడా ఎఫ్ఐఆర్‌లో నమోదు చేశారు.

**నాన్-బెయిలెబుల్ కేసులు నమోదు**

ప్రభుత్వానికి చెందిన రూ.55 కోట్లను ఎలాంటి అనుమతులూ తీసుకోకుండా ఫార్ములా-ఈ కార్ రేసింగ్ నిర్వహణ కోసం ఏకపక్షంగా సదరు కంపెనీలకు విడుదల చేసి పైన నిందితులుగా పేర్కొనబడిన ముగ్గురు అవినీతికి పాల్పడినట్టు ఏసీబీ ఆరోపించింది. దీని ఆధారంగా ముగ్గురి పైనా అవినీతి నిరోధక చట్టంలోని 13(1), 13(2)తో పాటు భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్)లోని 409, 120బి సెక్షన్ల కింద కేసులను నమోదు చేశారు. అయితే, ఈ కేసులన్నీ నాన్-బెయిలబుల్ కిందకే వస్తాయి.

**దర్యాప్తు కోసం స్పెషల్ ఇన్వెస్టిగేషన్ యూనిట్**

ఎఫ్ఐఆర్ నమోదు చేశాక దీనికి సంబంధించిన సమాచారాన్ని నాంపల్లిలోని ఏసీబీ కేసుల ప్రత్యేకకోర్టుకు అధికారులు అందజేశారు. నమోదు చేసిన కేసులకు సంబంధించిన సమాచారాన్ని కేటీఆర్, అరవింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డిలకు ఏసీబీ అధికారులు అందజేయనున్నారు. అనంతరం, దర్యాప్తు ప్రక్రియను ముందుకు సాగించనున్నారు. కాగా, ఈ కేసులో సమగ్రంగా దర్యాప్తు సాగించటానికి ఏసీబీలో దాదాపు 45 మందికి పైగా అధికారులు, సిబ్బందితో స్పెషల్ ఇన్వెస్టిగేషన్ యూనిట్‌ను ఆ విభాగం అధిపతి విజరుకుమార్ ఏర్పాటు చేశారు.

కేటీఆర్ ఇచ్చిన మౌఖిక ఆదేశాల మేరకే.. : అరవింద్ కుమార్

ఫార్ములా-ఈ కార్ రేసింగ్ నిర్వాహణకు సంబంధించి అప్పటి పట్టణ, మునిసిపల్ శాఖ మంత్రి కేటీఆర్ ఇచ్చిన మౌఖిక ఆదేశాల మేరకే హెచ్ఎండీఏకు సంబంధించిన రూ.54.88 కోట్లను సదరు నిర్వాహణ కంపెనీలకు బదిలీ చేసినట్టు అప్పటి హెచ్ఎండీఏ అధిపతి అరవింద్ కుమార్ గతంలోనే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి పంపిన వివరణ నోటీసుకు సమాధానమిస్తూ వివరాలు పంపారు. ఈ డబ్బులను డాలర్ల రూపంలో మార్చిడి చేసి నిర్వాహణ కంపెనీలకు చెల్లించినట్టు వివరించారు. ఫార్ములా-ఈ కార్ రేసింగ్‌లో తనకు ఎలాంటి సంబంధమూ లేదని కూడా అరవింద్ కుమార్ ఆ సమయంలో సమాచారమిచ్చారు.

**నిబంధనలు పాటించకుండానే..**

విదేశీ కంపెనీలతో ఒప్పందం కుదుర్చుకొని ఫార్ములా-ఈ కార్ రేసింగ్‌ను నిర్వహిస్తున్న విషయమై నిబంధనల ప్రకారం ఇటు గవర్నర్‌కు తెలపటం, అటు క్యాబినెట్ అనుమతిని తీసుకోవటం వంటి ప్రక్రియను పాటించకుండానే కేటీఆర్ సొంతంగా నిర్ణయం తీసుకున్నట్టు ప్రభుత్వం ఇంత వరకు జరిపిన అంతర్గత పరిశీలనలో వెల్లడైంది. అలాగే, ఏసీబీ నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లో ఫార్ములా-10 కార్ రేసింగ్‌కు సంబంధించి ప్రభుత్వానికి గానీ, ప్రయివేటు కంపెనీకి గానీ ఎలాంటి ఒప్పందమూ లేదు. అదేసమయంలో, గతేడాది అక్టోబర్ 9న ఎన్నికల కమిషన్ కోడ్ అమలులోకి వచ్చింది. అయినప్పటికీ, ఈ ఫార్ములా-ఈ కార్ రేసింగ్‌కు సంబంధించి ఎన్నికల కమిషన్ నుంచి ఎలాంటి అనుమతిని కూడా తీసుకోలేదు. మరోవైపు, ఇంత భారీ మొత్తంలో ప్రభుత్వ నిధులను అమెరికాకు చెందిన ఎఫ్ఈఓ అనే విదేశీ కంపెనీకి చెల్లిస్తున్న విషయమై రాష్ట్ర ఆర్థిక శాఖకు సమాచారమివ్వటం కానీ, అనుమతిని తీసుకోవటం కానీ చేయలేదు. అదేసమయంలో, విదేశీ కంపెనీకి ఇంత పెద్ద మొత్తాన్ని చెల్లిస్తున్న విషయమై ఆర్బీఐ నుంచి కూడా ఎలాంటి అనుమతిని పొందలేదని ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు.

# రాత్రి 11 గంటల వరకు కొనసాగిన అసెంబ్లీ

(మొదటి తరువాయి)

మరో మంత్రి సీతక్క ప్రతిపాదించిన పంచాయతీరాజ్ సవరణ బిల్లుకు అసెంబ్లీ ఆమోదం తెలిపింది. మున్సిపాల్టీ సవరణ బిల్లుపై చర్చ సందర్భంగా దాన్ని వ్యతిరేకిస్తూ బీఆర్ఎస్, బీజేపీ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు. పంచాయతీరాజ్ సవరణ బిల్లుల హైదరాబాద్ సమీపంలోని ఓ.ఆర్.ఆర్ పరిధిలో ఉన్న 51 గ్రామపంచాయతీలు, పట్టణ ప్రాంతాలకు దగ్గరగా ఉండి పట్టణ లక్షణాలను కలిగి ఉన్నాయి. ఈ పంచాయతీలను సమీప మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లలో విలీనం చేయాలి. రాష్ట్రంలోని మిగతా ప్రాంతాల్లో పట్టణ ప్రాంత లక్షణాలు కలిగి ఉన్న 80 గ్రామ పంచాయతీలను మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లుగా మార్చాలి. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు పంచాయతీ ఎన్నికలు జరపడానికి డెడికేటెడ్ కమిషన్‌ను ఏర్పాటు చేశాం. దీనికి సంబంధించి పంచాయతీరాజ్ చట్టంలో సవరణలు చేయాలి. రాష్ట్ర ఎన్నికల సంఘం, పంచాయతీ ట్రిబ్యునల్ సలహా మేరకు సవరణలను పంచాయతీరాజ్ చట్టంలో పొందుపరిచాం. ఆ చట్టంలో షెడ్యూల్ 8 లోని 147 పంచాయితీలకు సంబంధించిన తప్పులను సవరించుటకు గాను కొన్ని సవరణలు ప్రతిపాదించాం%ˆ%'అని ప్రభుత్వం పేర్కొంది. ఈ సవరణ చట్టాన్ని ఆమోదించిన అనంతరం సభ శు క్రవారానికి వాయిదా పడింది. భూ భారతిపై పూర్తి స్థాయిలో చర్చించేందుకు వీలుగా శుక్రవారం ప్రశ్నోత్తరాలను రద్దు చేశారు. దానిపై చర్చ అనంతరం సభ నిరవధికంగా వాయిదా పడే అవకాశాలున్నాయి.

# అమిత్ వ్యాఖ్యలపై రగడ

(మొదటి తరువాయి)

నోటిదూల మింగుడుపడటంలేదు. గతంలో ఎన్నడూ మీడియా ముందుకు రాని కేంద్రహౌంమంత్రి అమ్మతోడు..అంబేద్కర్ గురించి తప్పుగా మాట్లాడలేదని చెప్పుకోవటానికి నానా తంటాలు పడుతున్నారు. అనుహ్యంగా డిఫెన్స్‌లో పడిన బీజేపీ, మోడీ సర్కార్ ఏవిధంగా బయటపడాలో తెలియక నానా యాతనపడుతోంది.జమిలీ ఎన్నికలు మొదలుకుని..పార్లమెంట్‌లో పెట్టే ప్రతి అంశానికి మోడీ చేసేదంతా కరెక్టే అన్నట్టు జేడీయూ అధినేత, బీహార్ సీఎం నితీశ్ కుమార్, టీడీపీ అధినేత, ఏపీ సీఎం చంద్రబాబు వంతపాడుతుంటారు. తాజాగా అంబేద్కర్‌పై అమిత్‌షా వ్యాఖ్యలపట్ల సైలెంట్‌గా ఉండటం బెటరన్న తీరులో వారి వ్యవహారశైలి కనిపిస్తోంది. మరోవైపు ఎన్డీఏలోని భాగస్వామి, కేంద్రమంత్రి చిరాగ్ పాశ్వాన్ కూడా అమిత్‌షా వ్యాఖ్యలు ఖండించక తప్పని పరిస్థితి. కానీ చంద్రబాబు, నితీష్‌లు మాత్రం నోరు మెదపట్లేదు.

**అంబేద్కరిస్టుల గుస్సా**

అంబేద్కర్ లాంటి మహోన్నత వ్యక్తిని అగౌరవపరిచేలా వ్యాఖ్యానించడానికి బీజేపీకి ఎంత ధైర్యమని దేశప్రజానీకం రోడ్లపైకి వచ్చి ఆందోళనలు..నిరసనలు చేపడుతోంది. అమిత్ వ్యాఖ్యలు లక్షలాది భారతీయుల మనోభావాలను గాయపరిచిన నేపథ్యంలో ఆయన తన వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాల్సింది పోయి సమర్థించుకోవటంపై సర్వత్రా ఆగ్రహం వ్యక్తమవుతోంది. తన సోపత్‌దార్ అయిన అమిత్‌ను ప్రధాని మోడీ బహిరంగంగా సమర్థించడం పుండు మీద కారం చల్లినట్టయింది.

## హెూంమంత్రి వ్యాఖ్యలపై
# మీ వైఖరేమిటి?

(మొదటి తరువాయి)

గురువారం నాడు ఆ రెండు పార్టీల అధినేతలైన చంద్రబాబునాయుడు, నితీష్ కుమార్‌లకు ఆయన ఈ మేరకు ఒక లేఖ రాశారు. 'అంబేద్కర్ అంబేద్కర్ ఇప్పుడు ఈ మాట ఫ్యాషన్‌గా మారింది. దేవుడి పేరు తలచుకొని ఉంటే స్వర్గలోక ప్రాప్తి లభించేది ' అంటూ అంబేద్కర్‌పై అమిత్ షా చేసిన వ్యాఖ్యలను కేజ్రీవాల్ తీవ్రంగా ఖండించారు. 'పార్లమెంటులో రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ గురించి అమిత్ షా చేసిన ప్రకటన యావద్దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది' అని కేజ్రీవాల్ ఆ లేఖలో తెలియజేశారు. అమిత్ షా వ్యాఖ్యలు రాజ్యాంగ నిర్మాతను కించపరచడమేనని ఆగ్రహం వ్యక్తంచేశారు. అంబేద్కర్‌ను కొలంబియా యూనివర్సిటీ 'డాక్టర్ ఆఫ్ లాస్' డిగ్రీతో సత్కరించిందని, ఆయన రచించిన రాజ్యాంగం సమాజంలోని అట్టడుగువర్గాల ప్రజలకు ఇతరులతోపాటు సమానహక్కులు కల్పించింద న్నారు. అటువంటి మహనీయుణ్ణి అగౌరవపరిచేలా మాట్లాడతారా అని బిజెపిని నిలదీశారు. అమిత్ షా వ్యాఖ్యలు లక్షలాది భారతీయుల మనోభావాలను గాయపరిచాయని, తన ప్రకటనకు క్షమాపణ చెప్పాల్సిందిపోయి ఆయన దానిని సమర్థించు కోజూడడం దారుణమని అన్నారు. అమిత్ షాను ప్రధాని మోడీ బాహాటంగా సమర్థించడం పుండు మీద కారం చల్లినట్లుగా ఉందన్నారు. 'అంబేద్కర్‌ను అభిమానించి ప్రేమించే వారు ఇంకెంత మాత్రం బిజెపిని సమర్థించబోరని ప్రజలు భావిస్తున్నారు. బాబాసాహెబ్ ఓ నాయకుడు మాత్రమే కాదు. భారత జాతి ఆత్మ. అంబేద్కర్‌పై బిజెపినేత చేసిన వ్యాఖ్యలపై మీరు తీవ్రంగా స్పందించాలని ప్రజలు కోరుకుంటున్నారు' అనిలేఖలో కేజ్రీవాల్ పేర్కొన్నారు.దన్నారు. 'అంబేద్కర్‌ను అభిమానించి ప్రేమించే వారు ఇంకెంత మాత్రం బిజెపిని సమర్థించబోరని ప్రజలు భావిస్తున్నారు. బాబాసాహెబ్ ఓ నాయకుడు మాత్రమే కాదు. భారత జాతి ఆత్మ. అంబేద్కర్‌పై బిజెపినేత చేసిన వ్యాఖ్యలపై మీరు తీవ్రంగా స్పందించాలని ప్రజలు కోరుకుంటున్నారు' అనిలేఖలో కేజ్రీవాల్ పేర్కొన్నారు.

# ఓఆర్ఆర్ టెండర్లపై సిట్

(మొదటి తరువాయి)

విచారణ కోరటం అభినందనీయమన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో మాజీ సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి జైకా నిధులతో ఓఆర్ఆర్‌ను నిర్మించారని గుర్తు చేశారు. దాన్ని బీఆర్ఎస్ సర్కారు అప్పనంగా టెండర్‌దారులకు అప్పగించిందని విమర్శించారు. అంతర్జాతీయ విమానాశ్రయం, ఓఆర్ఆర్‌ను నిర్మించటంతోపాటు ఐటీ కంపెనీలను హైదరాబాద్‌కు తీసుకొచ్చిన ఘనత కాంగ్రెస్‌కే దక్కుతుందని అన్నారు. తద్వారా తమ పార్టీ నగరాన్ని విశ్వనగరంగా మార్చిందని తెలిపారు. హైదరాబాద్ నగర ప్రజల దాహార్తిని తీర్చేందుకు వీలుగా కృష్ణా, గోదావరి జలాలను తరలించాలంటూ తమ పార్టీ నేత పీజేఆర్ ఉద్యమాలు నిర్వహించారని గుర్తు చేశారు. భాగ్యనగరానికి మెట్రో రైలును తీసుకొచ్చింది కూడా కాంగ్రెస్సేనని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. కానీ గత పాలకులు రూ.వేల కోట్ల విలువగల ఓఆర్ఆర్‌ను అప్పనంగా వేరే వారికి కట్టబెట్టారని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు తమను ఓడించబోతున్నారని తెలిసే%ˆ% వారీ పని చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశం విడిచిపెట్టి పోవాలనే ఉద్దేశంతోనే బీఆర్ఎస్ పెద్దలు ఇలాంటి చర్యలకు పాల్పడ్డారని దుయ్యబట్టారు. సిట్ విచారణకు సీఎం ఆదేశించటంపై హరీశ్‌రావు స్పందిస్తూ%ˆ%ఓఆర్ఆర్ టెండర్లపై తాను విచారణ కోరలేదన్నారు. అయినా దాన్ని స్వాగతిస్తున్నట్టు చెప్పారు. అయితే ముందు టెండర్లను రద్దు చేసి, ఆ తర్వాత విచారణ చేపట్టాలని సూచించారు.

# సంక్రాంతి తర్వాత కొత్త రేషన్‌కార్డులు

(మొదటి తరువాయి)

బదిలీ ప్రక్రియను అమలు చేయబోమని స్పష్టం చేశారు. గురువారం ప్రశ్నోత్తరాల సమయంలో రేషన్‌కార్డులు, రేషన్‌డీలర్ల సమస్యపై సీపీఐ పక్ష నేత కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ.. రేషన్ కార్డులపై 9 రకాల సరుకులు ఇవ్వాలని కోరారు. కల్తీని నియంత్రించాలనీ, రీసైక్లింగ్ ప్రక్రియకు అడ్డుకట్ట వేయాలని సూచించారు. ప్రజాపంపిణీ వ్యవస్థను బలోపేతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రజాపంపిణీ వ్యవస్థను రద్దు చేసి నగదు బదిలీ చేస్తారనే చర్చ నడుస్తున్నదనీ, అది వాస్తవమేనా అని ప్రశ్నించారు. నిరుపేద డీలర్లకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని కోరారు. అందరికీ ఎప్పటిలోగా రేషన్‌కార్డులు ఇస్తారనే దానిపై స్పష్టత ఇవ్వాలని కోరారు. బీఆర్ఎస్ సభ్యులు మర్రి రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ..డీలర్లకు కమీషన్ పెంచాలని కోరారు. గన్నీ బ్యాగుల తూకం తీసేయకపోవడం, వాటికి తూట్లు పడి రవాణా సమయంలో పోవడం, తదితర కారణాలతో ప్రతిబస్తాలోనూ రెండు, మూడు కేజీల బియ్యం తక్కువ వస్తున్న అంశాన్ని లేవనెత్తారు. నేరుగా ప్రతి లబ్ధిదారునికీ ఆరుకేజీల బ్యాగుల్లో బియ్యం ఇచ్చే ఆలోచన చేయాలని సూచించారు. రేషన్ డీలర్లకు పెండింగ్‌లో ఉన్న రూ.500 కోట్లు విడుదల చేయాలని కోరారు.

# కేంద్ర మంత్రివర్గం నుండి అమిత్ షాను వెంటనే బర్త రఫ్ చేయాలి.

**-కేంద్ర హెూం మంత్రి వాక్యలను నిరసిస్తూ ఖిలా వరంగల్ లో దిష్టిబొమ్మ దగ్ధం**



**వరంగల్ జిల్లా ప్రతినిధి,డిసెంబర్ 19,(తరంగాలు)** బుధవారం రోజు రాజ్యసభలో కేంద్ర హెూం మంత్రి అమిత్ షా భారత రాజ్యాంగ నిర్మాత సామాజిక ఉద్యమకారులు అయిన అంబేద్కర్ను అవమానిస్తూ చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ గురువారం రోజు ఖిలా వరంగల్ పడమరకోట అంబేద్కర్ విగ్రహం ముందు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో అమిత్ షా దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.కేంద్రంలోని మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ నిర్మించిన భారత రాజ్యాంగం ద్వారా పార్లమెంట్ సభ్యుడిగా ఎన్నికై ఆయన్ని గేలిచేసి మాట్లాడడం బ్రాహ్మణీయ దురాహంకారానికి నిదర్శనమని వారు అన్నారు. ఈ రోజు అణగారిన వర్గాలకు వివిధ వర్గాల ప్రజలకు హక్కులు కల్పించిన ఘనత డాక్టర్ అంబేద్కర్ ది అని వారన్నారు,గత దశాబ్దంగా దళిత మైనారిటీ జాతులపై వివిధ వర్గాల హక్కులపై మోడీ ప్రభుత్వం దాడులు చేస్తున్నదని వారు తెలిపారు.కేంద్రంలోని మోడీ ప్రభుత్వం భారత రాజ్యాంగంలోని అనేక హక్కులను హరించి వేస్తూ కేంద్రంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థను రద్దుచేసి అధ్యక్ష తరహా పాలన వ్యవస్థను తీసుకురావడానికి కుట్రలు కుతంత్రాలు చేస్తున్నదని ఇందులో భాగమే జమిలి ఎన్నికల విధానం అని వారు ఆరోపించారు.రాష్ట్రాల హక్కులను కాలరాస్తూ సమాఖ్య స్ఫూర్తిగా విరుద్ధంగా ఏక కేంద్ర బ్రాహ్మణీయ ఫాసిస్టు పరిపాలన విధానమును తీసుకురావడానికి ఇలాంటి దుర్మార్గాలకు ఒడగడుతున్నదని వారు దుయ్యబట్టారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు రాచర్ల బాలరాజు పి వై ఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎలకంటి రాజేందర్ టి ఏ కె ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుద్దాల నాగరాజు, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు గంగుల దయాకర్,మైదం సంజీవ అంబేద్కర్ సంఘం నాయకులు మోహన్,మానవ హక్కుల వేదిక నాయకులు పాలకుర్తి సత్యం,మైదం పాణి, బండి కుమారస్వామి పి వై ఎల్ జిల్లా నాయకులు హరిబాబు,ఇనుముల కృష్ణ, ఎండి అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి భూతు అధ్యక్షుల ఎన్నిక

**-బిజెపి మండల పార్టీ అధ్యక్షుడి అధ్యక్షతన ఎన్నికలు**



**ఆలేరు ఆర్సీ,డిసెంబరు 19(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం గురువారం రోజు మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ అధ్యక్షతన భూతు అధ్యక్షుల ఎన్నికలు నిర్వహించడం జరిగింది. ముఖ్యఅతిథిగా జిల్లా ఉపాధ్యక్షుడు పన్నాల శేఖర్ రెడ్డి పాల్గొని ఎన్నికలు ఏకగ్రీవంగా రాగటి మచ్ గిరి, లోడి వెంకటయ్య, యాస వెంకట్ రెడ్డి, పైల్ల ప్రశాంత్లను ఎన్నిక చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు యాస శ్రీనివాస్ రెడ్డి, పరకాల రాంబాబు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# అమిత్ షా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలి

**టిపిసిసి ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ అర్షం అశోక్**



**వరంగల్ జిల్లా ప్రతినిధి,డిసెంబర్ 19,(తరంగాలు)** డిసెంబర్ 17న రాజ్యసభలో అమిత్ షా చేసిన వ్యాఖ్యలను దేశవ్యాప్తంగా విపక్షాలు కూడా తీవ్రంగా ఖండించాయి.అంబేద్కర్ పేరును పదే పదే చెప్పుకునే ఫ్యాషన్ ఇప్పుడు ఉందని, ప్రతిపక్షాలు తరచూ దేవుడి పేరు జపిస్తే స్వర్గానికి చేరుకునేవారని ఆయన అన్నారు.దీంతో అమిత్ షా వ్యాఖ్యలపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇటీవల పార్లమెంటులో రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ పై కేంద్ర హెూంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై గురువారం టిపిసిసి ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ అర్షం అశోక్ విమర్శలు గుప్పించారు.రత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్పై మంగళవారం సభ లో అమిత్ షా చేసిన వ్యాఖ్యలు ఆయనకు అవమానకరం' అని ఆరోపిస్తూ మంత్రి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.అంబేద్కర్ లేకుంటే మీరు కూర్చొనే వాడు కాదు అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రకారం ఎన్నికలలో నువ్వు పోటీ చేస్తే నీ నియోజవర్గ ప్రజలు రాజ్యాంగం రచించిన ఓటు హక్కు ద్వారా మిమ్మల్ని గెలిపించారు ఇది రాజ్యాంగం యొక్క హక్కు ఇప్పటికైనా మీ వాక్యాలను వెనక్కి తీసుకోవాలి లేదంటే నీ యొక్క పదవికి రాజీనామా చేసి గాజులు తొడుక్కొని ఇంట్లో కూర్చో అని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా నీ యొక్క మాటలను వెనక్కి తీసుకోవాలి అంబేద్కర్ కు మోకాళ్ళ పై సాష్టాంగ నమస్కరించి క్షమాపణలు చెప్పాలని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# జీడిమెట్ల "రాజ్ క్లాసిక్ ఫుడ్స్" కంపెనీలో ఉచిత హెల్త్ క్యాంపు



**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 19 ( తరంగాలు )** జీడిమెట్ల పారిశ్రామిక వాడలో "రాజ్ క్లాసిక్ ఫుడ్స్" కంపెనీలో కార్మిక నాయకులు చింతల నాగరాజు ఆధ్వర్యంలో లైఫ్ స్పాన్ హాస్పిటల్ సౌజన్యంతో హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేసారు.ఈ కార్యక్రమానికి యూనియన్ అధ్యక్షులు చింతల నాగరాజు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. లైఫ్ స్పాన్ హాస్పిటల్ సీఈవో సురేష్ రాజు, ఎంబిబిఎస్ స్పెషల్ కేర్ కార్పొరేట్ మార్కెటింగ్ రమేష్ రెడ్డిలు పాల్గొన్నారు. కార్మికులకు ఇప్పుడున్న పరిస్థితుల్లో గుండె జబ్బులు, షుగర్, బీపీలు చాలా ఎక్కువ మందికి వస్తున్నందున ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో డాక్టర్లు వివరించారు. సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ....లైఫ్ టైం హాస్పిటల్ మా కార్మికులు లకు స్పెషల్ డిస్కౌంట్ ఇవ్వాలని తక్కువ జీతాలతో కార్మికుల ఇబ్బందులకు గురవుతున్నారని తెలియజేశారు.అలాగే కార్మికులకు ఓపి ఫ్రీ ఇచ్చేలా చూడాలని డాక్టర్ ని కోరగా వారు సానుకూలంగా స్పందించారు. అంతేకాకుండా జీడిమెట్ల పారిశ్రామిక వాడలో నాగరాజు యూనియన్ అధ్యక్షులు ఉన్న అన్ని కంపెనీలలో వారానికి ఒకటి హెల్త్ క్యాంప్ నిర్వహిస్తామని అలాగే కార్మికులు డాక్టర్ సలహా తీసుకొని డైట్ కానీ, వాకింగ్ కానీ ఇలాంటి చిన్న చిన్న ఎక్సైజ్లతో ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కార్మికులకు సూచించారు ఈ కార్యక్రమంలో రాజ్ క్లాసిక్ ఎండి రాజు,చింతల నాగరాజు, లైఫ్ స్పాన్ సీఈవో సురేష్ రాజు రమేష్ రెడ్డి లు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# వకిల్ విద్యాసాగర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నేతలు





**ఆలేరు ఆర్సీ, డిసెంబరు 19(తరంగాలు) :** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు వకిల్ సాబ్ విద్యాసాగర్ జన్మదినం సందర్భంగా గురువారం రోజు కేక్ కట్ చేసి శాలువా కప్పి శు భాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెసు పార్టీ ప్రధానకార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్,తదితర కాంగ్రెసు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పల్లెర్ల రైతు వేదికలో ఏఈఓలతో రివ్యూ మీటింగ్-ఎడీఏ పద్మావతి



**ఆలేరు ఆర్సీ,డిసెంబరు 19(తరంగాలు) :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామంలోని రైతు వేదికలో ఆలేరు ఎడిఏ పద్మావతి గురువారం రోజు రివ్యూ మీటింగ్ పెట్టడం జరిగింది. ఈ మీటింగ్లో రైతు బీమా క్లేమ్ డాక్యుమెంట్ అప్లోడింగ్ ఆలస్యం చేయకుండా త్వరగా అప్లోడ్ చేయాలని చెప్పడం జరిగింది. అదేవిధంగా అగ్రిసెన్సీస్, రుణమాఫీ మరియు యాసంగి పంట వివరాలు గురించి చర్చించడం జరిగింది. ఈ మీటింగ్ లో మండల వ్యవసాయ అధికారి అపర్ణ ,వ్యవసాయ విస్తరణ అధికారులు చేగూరి మనీషా, సరిత,సౌమ్య,శ్రీకర్,క్రాంతి పాల్గొనడం జరిగింది.

# అయ్యప్ప స్వామి పడి పూజలో పాల్గొన్న మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి



**ఆలేరు ఆర్సీ,డిసెంబరు 19(తరంగాలు) :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ పరిధిలోని బాల్దే రాములు గృహంలో అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమములో పాల్గొని హరిహరి పుత్ర అయ్యప్ప స్వామి తీర్థ ప్రసాదాలు స్వీకరించిన డిసిసిబి మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి. వారి వెంట ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య,ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జుకంటి శంకర్ ఆలేరు మాజీ సర్పంచ్ దాసి సంతోష్ ఆలేరు మార్కెట్ మాజీ డైరక్టర్ పత్తి వెంకటేష్ బిఆర్ఎస్ పార్టీ ఆలేరు పట్టణ ప్రధాన కార్యదర్శి దయ్యముల సంపత్ సోషల్ మీడియా కన్వీనర్ కటకం బాలరాజ్ నేత చింతపండు సుదర్శన్ పటేల్ గోపరాజు వాసు కాలనీవాసులు అయ్యప్పస్వామి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రిన్సిపాల్ పై కఠిన చర్యలు తీసుకోవాలి

**-ఏ బి ఎస్ ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్**



**నర్సంపేట డిసెంబర్ 19 తరంగాలు:** ఖానాపురం ఎం జె పి గురుకుల ప్రిన్సిపాల్ పై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ కు ఏ బి ఎస్ ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ మరియు స్వేరోస్ ఇంటర్నేషనల్ జిల్లా అధ్యక్షుడు శనిగరపు రాజేంద్రప్రసాద్ లు గురువారం మెమోరాండం అందజేశారు. ఖానాపురం మండలంలోని మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థినిలు గత ఆదివారం వారి తల్లిదండ్రులతో ఔటింగ్ కు వెళ్లి అర్ధగంట లేటుగా వచ్చినందుకు ప్రిన్సిపాల్ గురుకులం గేటు ముందు దాదాపు మూడు గంటల వరకు నిల్చోబెట్టి పనిష్మెంట్ ఇవ్వడంపై విద్యార్థి సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయం వైరల్ గా మారి ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ రావడంతో ఉన్నతాధికారులు దృష్టి సారించి ఇకపై ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రిన్సిపాల్ ను తొలగించి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు.

# పార్లమెంటులో అంబేద్కర్ ని అవమానించిన కేంద్ర మంత్రి అమిత్ షా సారీ చెప్పాలి

**-మండల బహుజన సమాజ్ పార్టీ అధ్యక్షుడు కూరెళ్ళ సురేష్**



**ఆలేరు ఆర్సీ,డిసెంబరు 19(తరంగాలు) :** పార్లమెంట్లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ని అవమానించినందుకు కేంద్ర హెూంమంత్రి అమిత్ షా సారీ చెప్పాలని బహుజన్ సమాజ్ పార్టీ ఆత్మకూరు(ఎం)మండల అధ్యక్షుడు కూరెళ్ల సురేష్ ఖండిస్తూ మాట్లాడారు.వారు కేంద్ర మంత్రి అమీత్ షా క్షమాపణ చెప్పాలని అన్నారు.

## ఉమ్మడి నల్గొండ ప్రాంత కాల్వల కోసం నిధులు కేటాయించిన మంత్రి ఉత్తమ్

**-మంత్రికి ధన్యవాదాలు తెలిపిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**



**ఆలేరు ఆర్సీ,డిసెంబరు 19(తరంగాలు) :** ఉమ్మడి నల్లగొండ ప్రాంతానికి బునాధిగాని కాల్వ, ధర్మారెడ్డి, పిలయిపల్లి కాల్వల కోసం నిధులు కేటాయించినందుకు ఇరిగేషన్ మినిస్టర్ ఉత్తమ్ కుమార్ రెడ్డికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చేతులు జోడించి ఆలేరు,భువనగిరి నియోజకవర్గం, పట్ల ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంతో పాటు మా ఆలేరు నియోజకవర్గానికి జల దాత అన్నారు.గత కాంగ్రెస్ పార్టీ నిర్మించిన ప్రాజెక్టుల ద్వారా మా ప్రాంతానికి నీళ్లు రావాల్సి ఉన్న గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో నీళ్లు తీసుకొని రాలేదన్నారు. భారీ వర్షాలకు,ఖమ్మం,నల్లగొండ నీళ్లతో కొట్టుకొని పోయిన మా ప్రాంతానికి నీరు రాలేదన్నారు. తపాసుపల్లి,నవాబ్ పేట రిజర్వాయర్,కొండపోచమ్మ రిజర్వాయర్,మల్లన్నసాగర్ నుండి నీళ్ళు వదిలి ఆలేరు నియోజకవర్గంలో 100 చెరువులను ఉత్తమ్ కుమార్ రెడ్డి సస్యశ్యామలం చేశారన్నారు. శాశ్వతంగా సస్యశ్యామలంగా ఉండాలంటే గంధమల్ల ప్రాజెక్టును నిర్మాణం చేస్తే నియోజకవర్గంలో ఎనిమిది మండలాలతోపాటు, తుంగతుర్తి, మోత్కూరు వరకు ఈ నీటి ద్వారా అన్ని చెరువుల నిండి సస్యశ్యామలంగా ఉంటుందన్నారు.మన ప్రజల ప్రజాప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారం,ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో గంధమల్ల ప్రాజెక్టును నిర్మాణం చేయాలని కోరుకుంటునమన్నారు. మిగిలిపోయిన కాల్వలను పూర్తి చేయడంతో పాటు ఎనిమిది కిలోమీటర్ల మేరకు(వరకు)కాల్వ తొవ్వడంతో 12 చెరువులు నిండుతాయన్నారు.వెనుకపడ్డ రాజపేట మండలంతో పాటు పలు మండలాలకు జల కల వస్తుందన్నారు. ఎండాకాలంలో కూడా గోదావరీ జలాలతో మా చెరువులు నింపినందుకు ఉత్తమ్ కుమార్ రెడ్డి మరోసారి ఆలేరు నియోజకవర్గ ప్రజల పట్ల ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## పుస్తెల తాడును దొంగలించిన వ్యక్తి అరెస్టు



**వరంగల్ క్రైమ్,డిసెంబర్ 19,(తరంగాలు)** కిరణం షాపులో సిగరెట్ కొనుక్కొని చిల్లర ఇచ్చే క్రమంలో మహిళ ముఖంపై కారం జల్లి మెడలోని పుస్తెలతాడు గుంజుకొని పారిపోయిన వ్యక్తి అరెస్ట్ వివరాల్లోకి వెళితే మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన హుకుం సింగ్ లోది,వయసు 23 సంవత్సరాలు క్యాలిక్యులేటర్లు రిపేర్ చేసే నేపంతో షాపులను కిరాణా దుకాణాలను రెక్కీ చేసుకొని ఒంటరిగా ఉన్న మహిళలను టార్గెట్ చేస్తూ చైన్ దొంగతనాలు చేస్తూ ఉంటాడు గత రెండు నెలల క్రితం సిద్దిపేటలో రూమ్ కిరాయి కావాలనే నెపంతో ఇంట్లో ఒంటరిగా ఉన్న వృద్ధురాలు మెడలోని చైన్ దొంగతనం చేసి పారిపోయినాడు అదే విధంగా డిసెంబర్ నెల తేదిబీ10-12-2024 మధ్యాన్నం సుమారు 3బీ30 గంటలకు ఇందిరమ్మ కాలనీలో-%××% కిరాణా షాపులో కొండపర్తి సుమలత అనే మహిళ ఒంటరిగా ఉండడం గమనించి సిగరెట్ కావాలని అడిగి చిల్లర ఇచ్చే క్రమంలో మహిళ ముఖంపై కారం పొడి చల్లి మహిళ మెడలోని పుస్తెలతాడు గుంజుకొని పారిపోయినాడు.నిన్నటి రోజున ఏనుమాముల పోలీసు లు నిందితుడు హుకుమ్ సింఘ్ లోదిని చాక చక్యంగా పట్టుకొని మహిళా మెడలో నుండి దొంగిలించిన రెండున్నర తులాల పుస్తేల తాడును రికవరీ చేశారు.నిందితుణ్ణి పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన,సిఐ రాఘవేందర్,ఎస్ ఐ శ్రీకాంత్, సిబ్బందిని మామునూర్ ఏసీపీ బి తిరుపతి అభినందించినారు.

## ఫామ్ ఆయిల్ తోట దగ్ధం బూడిదైనా మూడెకరాలు



**జఫర్గఢ్ డిసెంబర్ 19(తరంగాలు):** మండలం తిమ్మంపేటలో గ్రామం లో సుమారు 15 లక్షల నష్టం వాటిల్లిందని బాధిత రైతు గాదె వెంకటరత్నం ఆవేదన. పక్క రైతు మారపాక పోషయ్య పొలంలో వరి కొయ్యలకు నిప్పంటించడంతో నిప్పంటుకుని పామ్ ఆయిల్ తోట కాలిపోయిందని పోశయ్యపై చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు.

# ముగ్గురు దొంగలు అరెస్ట్..

**-జిల్లా పోలీసు కార్యలయం నందు నిర్వహించిన ప్రెస్ మీట్ నందు అధనపు ఎస్పీ నాగేశ్వరావు, పట్టణ ఇన్స్పెక్టర్ వీర రాఘవులు తో కలిసి కేసుల వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్**



**సూర్యాపేటజిల్లా బ్యూరో, తరంగాలు** నిందితులైన కొరపాటి నర్సింగరావు, బాత ప్రాసాద్ లు ఇద్దరు కలిసి కార్లు అద్దెకు తీసుకుని మార్గం మద్యలో డ్రైవర్ తో కలిసి మద్యం తాగి డ్రైవర్ మత్తులోకి వెళ్ళగానే కార్లు దొంగతనం, లిస్ట్ అడిగి డ్రైవర్ మార్గం మద్యలో అవసరాలకోసం కారు, బైక్స్ ఆపితే ఆధును చూసి వాహనాలు ఎత్తుకెళ్లడం చేస్తుంటారని, ఇలా 2 కార్లు, 4 బైక్స్ దొంగతనం చేశారని సూర్యాపేట జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ చెప్పారు. గురువారం సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. నవంబర్ 16 వ తేదీన సూర్యాపేట పట్టణం బాలాజీనగర్ కు చెందిన మద్రు వెంకటేశ్వరరావు తన మారుతి ఎర్టిగా కారులో అక్టోబర్ 27న విజవాడలో చదువుతున్న తన కుమార్తె వద్దకు తన వెళుతుండగా సూర్యాపేట కొత్త బస్టాండ్కు చేరుకోగా ముగ్గురు గుర్తు తెలియని వ్యక్తులు లిఫ్ట్ అడగడంతో వారికి లిఫ్ట్ ఇచ్చానని, వారు నాతో మాటలు కలిపి ఫోన్ నబర్స్ కూడా మార్పు చేసుకున్నామని, సాయంత్రం విజయవాడ చేరుకున్నామని, తన కుమార్తె కోసం ఏవైనా తినడానికి కొనడానికి స్టార్టింగ్ స్థితిలో తన కారును పార్క్ చేశాడని, తినుబండారాలను కొనుగోలు చేసిన తర్వాత అతను తన కారు వద్దకు తిరిగి వచ్చే సరికి కారు కనిపించకపోవడంతో వెంటనే తన కారు కోసం చుట్టుపక్కల ప్రాంతాల్లో వెతికినా కనిపించలేదని, లిఫ్ట్ అడిగిన వారికి ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ చేయబడిందనీ, అనారోగ్యంతో ఉండడం వల్ల వెంటనే పోలీస్ స్టేషన్‌కు రాలేకపోయానని, ఈ విషయంలో చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకుని న్యాయం చేయాలని కోరుతూ సూర్యాపేట పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వడం జరిగిందని ఎస్పీ చెప్పారు. పిర్యాదుపై సూర్యాపేట రెండవ పట్టణ పి.ఎస్. నందు Cr No .517/2024 U/s 318(4), 303(2) బిఎన్ఎస్ లో కేసు నమోదు చేసి, సూర్యాపేటటౌన్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కేసు దర్యాప్తు చేస్తున్నారని, డిసెంబర్ 18 తేదీన వాహనాలు తనికి చేస్తుండగా ఇద్దరు వ్యక్తులు అనుమానంగా తిరుగుతుండగా ఆధుపులోకి తీసుకుని విచారించగా వారు వాహనాలు దొంగతనానికి పాల్పడుతున్నామని ఒప్పుకున్నారనీ, కార్లు అద్దెకు తీసుకుని మార్గం మద్యలో డ్రైవర్ తో కలిసి మద్యం తాగి డ్రైవర్ మత్తులోకి వెళ్ళగానే కార్లు దొంగతనం చేస్తునట్లు ఒప్పుకున్నారనీ, అలాగే పార్క్ చేసిన బైక్ లను సైతం నకిలి తాళం తో తీయడం, తాళం పగలగొట్టి బైక్ దొంగతనాలు చేస్తున్నామని ఒప్పుకున్నారనీ ఎస్పీ వెల్లడించారు. నిందితుల నుండి ఒక ఎర్టీగా (టీఎస్ 29 జి 9459) కారు, ఒక ఇన్నోవా (ఏపీ05 టీజీ 2377) కారు, స్ప్లెండర్, యూనికార్న్, పల్సర్, యాక్టివా మొత్తం నాలుగు బైక్స్ స్వాదినం చేసుకుని నింధితులను రిమాండ్ కు తరలించామని చెప్పారు. నింధితుడు ప్రసాద్ పై గతంలో విశాఖపట్నంలో రెండు కేసులు ఉన్నాయన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో అమిత్ షా చిత్రపటం దగ్ధం





**-అమిత్ షాను వెంటనే బర్తరఫ్ చేయాలి :ప్రమోద్ కుమార్**

**-అంబేద్కర్ పై అవమానకర వ్యాఖ్యలు చేస్తే చెప్పు దెబ్బలు తప్పవు**

**-అంబేద్కర్ నిజంగా దేవుని కంటే ఎక్కువ :బర్రె జహంగీర్**

**ఆలేరు ఆర్సీ, డిసెంబరు19(తరంగాలు) :** పార్లమెంట్ సమావేశాల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ పదేపదే అంబేద్కర్ ని ప్రస్తావించడం ఎందుకు అని ఇంకా వ్యంగ్యంగా అంబేద్కర్ ని అవమానించే విధంగా మాట్లాడిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పి ముక్కు నేలకు రాయాలని అంబేద్కర్ ని అవమానిస్తే చెప్పు దెబ్బలు తప్పవని అమిత్ షాను వెంటనే కేంద్ర మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్,మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ లు అన్నారు. గురువారం రోజు అంబేద్కర్ పై అమిత్ షా వ్యాఖ్యలను నిరసిస్తూ యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్ ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలోని బాబు జగ్జీవన్ రామ్ చౌరస్తాలో ఆందోళన కార్యక్రమం నిర్వహించి అంబేద్కర్ చిత్రపటాలను ప్రదర్శించి నిరసన చేపట్టి అమిత్ షా చిత్రపటాన్ని దగ్ధం చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్, బిజెపి మతోన్మాద శక్తులు మొదటి నుండి భారత రాజ్యాంగాన్ని రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన బహుజన మైనార్టీ వర్గాల దేవుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ని అవమానించడం పరిపాటిగా పెట్టుకున్నారని దేశభక్తుల ముసుగులో ఉన్న దేశద్రోహులు దేశాన్ని పరిపాలిస్తున్నారని దేశాన్ని కులాలు, మతాలుగా ప్రాంతాలుగా విభజించి పాలిస్తున్నారని విచ్ఛిన్నకర శక్తుల చేతిలో దేశం నలిగిపోతుందని ప్రపంచ దేశాల ముందు భారతదేశ పరువు తీస్తున్నారని ఏకంగా కేంద్ర హోంశాఖ పదవిలో ఉన్న అమిత్ షా నేరుగా అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారం నడుచుకోవాల్సింది పోయి వారిని అవమానించే విధంగా మాట్లాడడం నిజంగా సిగ్గుచేటని ఇంతకన్నా దుర్మార్గం మరొకటి లేదని వెంటనే నరేంద్ర మోడీ అమిత్ షా ను బర్తరఫ్ చేయాలని అమిత్ షా వెంటనే ముక్కు నేలకు రాసి జాతికి బహిరంగ క్షమాపణ చెప్పాలని లేనిపక్షంలో చెప్పు దెబ్బలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ ఈరపాక నరసింహ, పడిగెల రేణుక ప్రదీప్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజు ,డిసిసి ప్రధాన కార్యదర్శి ఎం డి మజహర్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ నాగారం శంకర్, జిల్లా ఉపాధ్యక్షులు చుక్క స్వామి, మండల అధ్యక్షులు ఎర్ర శ్రీరాములు, జిల్లా కార్యదర్శి బొల్లెపల్లి అశోక్, నాయకులు గ్యాస్ చిన్న, కాకునూరి మహేందర్, బట్టు సందీప్ ,ఎండి అబేద్ అలీ , ఎండి అక్తర్ ,ఎజాజ్ కెకెఆర్ యువసేన అధ్యక్షులు వస్తుపుల సాయి,ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడు సంతోష్ నాయక్, బెండ ఆంజనేయులు, ఎండి సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎలుకలు కొరికిన లక్ష్మీ భవానికి పక్షవాతం

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** జిల్లా లో గల ఎం జె పి టి బీసీ వెల్ఫేర్ హాస్టల్, దానవాయిగూడెం, శారదా ఇంజనీరింగ్ కాలేజ్ దగ్గర, రఘునాదపాలెం మండలం నందు గల హాస్టల్ నందు సముద్రలా లక్ష్మి భవాని కీర్తి (15) సంవత్సరాల విద్యార్థినికి ఎలుక కొరికిన సంఘటన పై మంచుకొండ వైద్యధికారి పంపిన డిటైల్డ్ రిపోర్ట్ ప్రకారం 29/2/2024 న హాస్టల్ నందు ఎలుక కొరకటం వలన మంచుకొండ వైద్యులు (3) డోసులు యాంటి రేబిస్ వాక్సిన్ (ఏ ఆర్ వి),టి టి ఇంజక్షన్ ఇవ్వటం జరిగింది. తదనంతరం ఆమె తల్లి తండ్రులు 1/4/2024 న స్థానిక భవాని హోమియో ఆసుపత్రి నుండి హోమియో మందులు ఇప్పించారని,అదే సమయంలో ఆమెకు జుట్టు ఊడి పోవటం గమనించి



స్థానిక విజయా స్కిన్ లేజర్ క్లినిక్ నందు తగిన చికిత్సలు తీసుకొన్నారని,హాస్టల్ లో సరిగ్గా ఉండకుండా ఇంటి దగ్గర ఉండి చికిత్సలు తీసుకొంటుండగా తేది 11/12/2024 న తన ఎడమ కాలు నొప్పితో మమత ఆసుపత్రి నందు చేరిందని, తేది 12/12/2024 న రొటీన్ పరీక్షలు చేయగా అన్ని నార్మల్ గా ఉన్నాయని, నెల రోజుల క్రింద ఫీవర్ రావటం దానికి మందులు వాడటం జరిగింది దానికి సంబందించిన వెన్నెముకలో నీటిని తీసి పరీక్ష చేయగా (సీఎం అఫ్) ప్రోటీన్ శాతం పెరిగినట్లు గుర్తించి తగిన చికిత్సలు అందిస్తున్నారని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి కళావతి బాయి తెలిపారు.ఆమె విద్యార్థినిని స్వయంగా మమత ఆసుపత్రి కి వెళ్లి ఆరోగ్య సమస్య ను చేసిన పరీక్షలను చికిత్సలను పరిశీలించి,విద్యార్థిని ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకొని మాట్లాడి భరోసా కల్పించారు,తగిన చికిత్సలు అందించి విద్యార్థిని మంచి ఆరోగ్యంతో ఇంటికి పంపాలని వైద్యులుని కోరారు.విద్యార్థిని ఆరోగ్యం నిలకడగా ఆరోగ్యాంగా ఉందని చికిత్సలు అందిస్తున్నారని తెలిపారు.ఆమె వెంట డిప్యూటీ డిఎం హెచ్ ఓ(సి హెచ్ ఐ) డాక్టర్ చందునాయక్, మంచూకొండ వైద్యులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# డ్రగ్స్ సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తున్నఎస్సై కృష్ణయ్య

**ఆలేరు ఆర్సీ,డిసెంబరు 19(తరంగాలు) :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం గురువారం రోజు మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఎస్సై కృష్ణయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన డ్రగ్స్ , సైబర్ నేరాలపై అవగాహన సదస్సులో సుశ్రుత గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు . ఈ సందర్భంగా ఎస్సై కృష్ణయ్య మాట్లాడుతూ డ్రగ్స్ , సైబర్ నేరాలపై గ్రామీణ వైద్యులు , ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు . అపరిచిత వ్యక్తుల నుంచి ఫోన్ కాల్ , వీడియో కాల్ గాని వస్తే మీరు మీ యొక్క పూర్తి సమాచారం ఇవ్వొద్దు అని అలా మీరు ఇస్తే మీ యొక్క డేటా చోరీ అయి మీ బ్యాంక్ బాలన్స్ ఖాళీ అయిపోతదీ అని అన్నారు . డ్రగ్స్ , మాదక ద్రవ్యాలు పైన మీరు కూడా నిఘా పెట్టాలని సుశ్రుత గ్రామీణ వైద్యులను కోరారు . నిత్యం మీ దగ్గరకు వివిధ రోగాలతో కొత్త , పాత వ్యక్తులు వస్తూ పోతూ వుంటారు. ఆలా వచ్చి పోయే వారిలో మీకు ఎవరన్నా అనుమానాస్పదంగా అనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు . డ్రగ్స్ , సైబర్ నేరాలను అరికట్టేందుకు ప్రభుత్వం చేస్తున్న పోరాటంలో మీరు కూడా




భాగస్వాములు కావాలని కోరారు . యువత చెడు దారి పట్టకుండా మంచి మార్గంలో నడవడానికి వారికి అవగాహన సదస్సులు గ్రామాలల్లో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు . అపరిచిత వ్యక్తుల స్మార్ట్ ఫోన్ నుంచి మీకు లింక్స్ , మెసేజ్ లు వస్తే ఓపెన్ చెయ్యొద్దు , ఓ టి పి లు వస్తే వాటిని చెప్పొద్దు అని అన్నారు . ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది , సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షులు వంగ శ్రీనివాస్ , సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు సూదగాని లక్ష్మయ్య గౌడ్ , సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం మండల ప్రధాన కార్యదర్శి అంబటి రాజయ్య , సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం మండల ప్రచార కార్యదర్శి గుర్రం మల్లేష్ , సుశ్రుత గ్రామీణ వైద్యులు అచ్చయ్య , దేవదాస్ , లక్ష్మణ్ , నరేందర్ , ఆర్తి మహర్షి , నాగరాజు,మండల యువజన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జన్నాయికోడే యుగేందర్, నర్సిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు .

# సుప్రీంకోర్టు తీర్పుప్రకారం తెలంగాణలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ వెంటనే అమలు చేయాలి




**-ఎంఆర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ**



**ఆలేరు ఆర్సీ,డిసెంబరు 19(తరంగాలు) :** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి తెలంగాణలో వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ"సామాజిక ఉద్యమ నేత ఎంఆర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో జనవరి 27న హైదరాబాదులో జరిగే వేయి గొంతుకలు లక్ష డప్పులు దండోరా సాంస్కృతిక మహా ప్రదర్శన విజయవంతం చేయడానికి గురువారం రోజు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో మాదిగ కవులు కళాకారులు యాదాద్రి భువనగిరి జిల్లా స్థాయి సమావేశాన్ని మాదిగ కళామండలి ఉమ్మడి జిల్లా ఇంచార్జి ఎర్ర సూర్యం నేనే,జిల్లా కన్వీనర్ మీసాల గణేష్ మాదిగల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాదిగ కళాకారుల ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పేరాల యాదగిరి హాజరు కావడం జరిగింది. జనవరి 27న ఛలో హైదరాబాద్ లక్ష డప్పులు - వేయిగొంతులు జయప్రదం కోసం పల్లె పల్లేనా కవులు కళాకారులు ప్రజలను సమయాత్తం చేయాలనీ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల మండలాల నుండి వివిధ ప్రజా కళాకారులు డప్పు కళాకారులు, ఎంఎస్పి, ఎమ్మార్పియస్, యం ఈ ఎఫ్, యం యస్ ఎఫ్ సంఘాల నుండి దళిత ఐక్యవేదిక చైర్మన్ భట్టు రాంచంద్రయ్య మాదిగ,మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ మాదిగ,ఎం ఎస్ పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ,ఎమ్మార్పియస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ, ఎం ఎస్ పీ జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ,ఎమ్మార్పియస్ రాష్ట్ర కార్యదర్శి ఇటుకల దేవేందర్ మాదిగ,ఎం ఎస్ పీ జిల్లా అధికార ప్రతినిధి సందేల శ్రీనివాస్ మాదిగ, పీపుల్స్ మానిటరింగ్ రాష్ట్ర కన్వీనర్ సర్పంగ శివలింగం మాదిగ, కవి రచయిత భైరపాక స్వామి మాదిగ,యం ఈఫ్ జిల్లా ఇంచార్జీ ఇంజ మహేష్ మాదిగ,యం యస్ ఎఫ్ జిల్లా కన్వీనర్ కొల్లూరు హరీష్ మాదిగ,బలహీన వర్గాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కానుగంటి శ్రీశైలం కురుమ,కవులు - కళాకారులు పిట్టల శ్రీనివాస్, సగ్గు మణికంఠ, నకిరేకంటి రవి, గుండెల లింగ స్వామి, కరుణాకర్, ఆకాశ్,మాజీ సర్పంచ్ భిక్షపతి మాదిగ,బాల్ నర్సింహ్మ తదితర రాష్ట్ర జిల్లా నియోజకవర్గ ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగింది.

# శ్రీ పచ్చుల కట్టా సోమేశ్వరాలయం ట్రస్ట్ బోర్డు చైర్మన్‌గా కొల్లూరి రాజు నియామకం



**-ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర దేవదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ట్రస్ట్ బోర్డు చైర్మన్ సభ్యులను అభినందించి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్**



**ఆలయ చైర్మన్ కొల్లూరి రాజు**

**ఆలేరు ఆర్సీ, డిసెంబరు 19(తరంగాలు) :** భువనగిరి పట్టణంలోని అతి పురాతన స్వయంభు శ్రీ పచ్చుల కట్ట చండీ సోమేశ్వరాలయం దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ గా భువనగిరి పట్టణం ఇందిరా నగర్ కు చెందిన కొల్లూరి రాజును మరియు సభ్యులుగా పట్టణానికి చెందిన నరాల జంగయ్య యాదవ్ , సోమ రవీందర్ రెడ్డి , బచ్చు రాజేంద్రప్రసాద్, కాల్య స్వాతి ఆలయ ప్రధాన అర్చకులు కప్పగంతుల నాగరాజు శర్మని ఎక్స్ అఫీషియో సభ్యులుగా నియమిస్తూ రాష్ట్ర దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. భువనగిరి డివిజన్ దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ వీరితో ప్రమాణస్వీకారం చేయించి బాధ్యతలు అప్పగిస్తారని సంవత్సరం పాటు వీరు బాధ్యతల్లో ఉంటారని ఉత్తర్వులలో పేర్కొనడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా నియామకం కాబడ్డ కమిటీ చైర్మన్ మరియు సభ్యులను గురువారం రోజు భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి శాసనసభ వద్ద అభినందించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఆలయ అభివృద్ధికి ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు పూర్తిగా సహాయ సహకారాలు అందిస్తానని అందరి సహాయ సహకారాలు మన్నలను పొంది ఆలయ అభివృద్ధికి అంకిత భావంతో భక్తి భావంతో కృషి చేయాలని నూతన చైర్మన్ మరియు సభ్యులను కోరడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా నియామకం కాబడ్డ కమిటీ చైర్మన్ సభ్యులు మాట్లాడుతూ మా నియామకానికి సిఫారసు చేసి సహకరించిన స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డికి స్థానిక నాయకులు పోత్నక్ ప్రమోద్ కుమార్ కి, పోతంశెట్టి వెంకటేశ్వర్లు, బర్రె జహంగీర్, తంగేళ్లపల్లి రవికుమార్, కూర వెంకటేష్ ,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి అవేస్ చిస్తీలకి కృతజ్ఞతలు తెలపి ఆలయ అభివృద్ధికి తమ శక్తికి మించి కృషి చేస్తామని పేర్కొనడం జరిగింది.

# అభివృద్ధి పనులను ప్రారంభించిన కౌన్సిలర్



**నర్సంపేట డిసెంబర్ 19 తరంగాలు:** పట్టణంలోని పలు అభివృద్ధి పనులకు 19 వ వార్డు కౌన్సిలర్ పెండెమ్ లక్ష్మీ రామానంద్ గురువారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే మాధవరెడ్డి సహకారంతో టి యు ఎఫ్ ఐ డి సి నిధుల ద్వారా కోటి 20 లక్షల రూపాయలతో సీసీ రోడ్లు సైడ్ కాలువల నిర్మాణ పనులను ప్రారంభించినట్లు తెలిపారు. వార్డు ప్రజల సహకారంతో భవిష్యత్తు ప్రణాళికను రూపొందించుకొని వార్డు అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, కౌన్సిలర్లు బత్తిని రాజేందర్, ఎలకంటి విజయ్ కుమార్, మూలకల వినోద సాంబయ్య, ఓర్సు అంజలి అశోక్, మాజీ వైస్ ఎంపీపీ చింతల సాంబ రెడ్డి, ఓబీసీ జిల్లా అధ్యక్షులు ఓర్సు తిరుపతి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చింతల కమలాకర్ రెడ్డి, నర్సంపేట నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మల పెల్లి సందీప్, పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి బిట్ల మనోహర్, కీసరి నరేందర్, పుల్లూరి సాంబయ్య, కోడి జుట్టు చంద్రమౌళి, జగదీష్, రాజు వీర్, కొండి రాజేష్, కీసరి రాజీవ్, నాడెం కన్నా, అందే అశోక్, అమీర్, కొలువుల శివ, అందే రంజిత్, గణపతి తో పాటు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# రాజ్యాంగం లేకపోతే అమిత్ షా కేంద్ర మంత్రి పదవిలో ఉండేవారా



**అందోల్,19డిసెంబర్,తరంగాలు:** పార్లమెంటులో కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలపై ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కార్యదర్శి జోగ్యల్ల రాజు ఖండిస్తూ అంబేద్కర్ రాజ్యాంగం లేకపోతే నువ్వు పార్లమెంటులో కేంద్ర హెూం శాఖ మంత్రిగా కొనసాగేవాడివే కాదని అన్నారు.నువ్వు కానీ నేను కానీ మనందరం కానీ అంబేద్కర్ పోరాటం చేయకుంటే భారత రాజ్యాంగం రచించకుంటే,ఓటు హక్కు కల్పించకుంటే నువ్వు గెలిచే వాడివి కాదని మండిపడ్డారు.పార్లమెంటులో కేంద్ర మంత్రిగా ఉండేవాడివి కాదు మేము అంబేద్కర్ అంబేద్కర్ అనుకుంటూ స్మరిస్తూనే ఉంటాము నువ్వు దేవుని స్మరించుకుంటూ ఏడు జన్మల వరకు స్వర్గంలోనే ఉండు అంబేద్కర్ జోలికి వస్తే కానీ,మాట్లాడితే కానీ ఊరుకోమని హెచ్చరించారు.


# వైరా మండలం గన్నవరం గ్రామంలో సిమెంట్ రోడ్లు షురూ

**-శంఖుస్థాపన చేసిన వైరా డివిజన్ కాంగ్రెస్ నాయకులు వెంకట నర్సిరెడ్డి**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** మన ప్రియతమ నేత వైరా శాసనసభ్యులు మాలోతు రామదాసు సిపార్స్ మేరకు వైరా నియోజకవర్గానికి సింగరేణి, కొణిజర్ల, వైరా,ఏన్కూర్ ,మండలాలకు వివిధ గ్రాంట్ల క్రింద ఎస్ డి ఎఫ్ నుండి 10 కోట్లు , డి ఎం ఎఫ్.టి నుండి 6.50 కోట్లు, ఎంజీఎంఆర్ ఈజీఎస్ 24 కోట్లు ప్రతి పల్లెకు సిమెంట్ రోడ్లు నిర్మాణానికి సుమారు 40 కోట్లు అభివృద్ధి పనులకు సంబంధించి వైరా నియోజకవర్గానికి కేటాయించారు,దీనిలో భాగంగా గన్నవరం గ్రామంలో సిమెంట్ రోడ్లుకు శంఖుస్థాపన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శీలం వెంకటనర్సిరెడ్డి ,గ్రామ నాయకులు, ప్రజలతో కలిసి సిమెంట్ రోడ్లుకు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గన్నవరం గ్రామ పంచాయతీ కార్యదర్శి చిట్టిమోతు వెంకటేశ్వరరావు,యెన్నం వెంకట కోటిరెడ్డి, బండి వెంకటేశ్వరరావు,యరమల రవీంద్రారెడ్డి, యరమల వెంకటేశ్వరరెడ్డి, శీలం రంగారెడ్డి, శీలం కృష్ణారెడ్డి, శీలం వెంకట్రామిరెడ్డి,పాల కోటిరెడ్డి, శీలం చెన్నారెడ్డి, శీలం సీతారెడ్డి,బోగ్గుల చిన్న పుల్లారెడ్డి,బోగ్గుల సత్యం రెడ్డి,వేమిరెడ్డి రామిరెడ్డి,కోరే కృష్ణ, కోరే సత్యనారాయణ, షేక్ మిరా, శీలం శ్రీనివాస్ రెడ్డి, వన్నాపరపు ఏడుకొండలు, వన్నాపరపు శ్రీను, శ్రీలత వెంకన్న,అయిలూరి వెంకటేశ్వరరెడ్డి,కటకం రామాచారి, కుంభం పాటి కారుమంచి లచ్చులు, కోట్టు దేవాదానం,కారుమంచి యాకోబు,కారుమంచి వెంకటేశ్వర్లు,కారుమంచి దేవదాసు, కటకం కిషోర్,బోగ్గుల ధనలక్ష్మి,షేక్ మీరాషు, తేళ్ళూరి వీరయ్య, కటకం జయమ్మ, కటకం అంజలి, కారుమంచి జయరావ్, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములకు మహా అన్నదానం..



పరకాల డిసెంబర్19 తరంగాలు
పరకాల పట్టణంలోని శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి క్షేత్రంలో గురువారం పరకాల పట్టణ బిజెపి ప్రధాన కార్యదర్శి కుక్కల విజయ్ కుమార్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అయ్యప్ప స్వాములు బిక్ష పెట్టి ఆశీర్వాదం తీసుకోవడం జరిగిందని విజయ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పరకాల పట్టణ ప్రముఖ వైద్యులు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్, బీజేపీ రాష్ట్ర నాయకులు దేవనూరి మేఘనాథ్, సిరంగి సతీష్ కుమార్, బిజెపి పట్టణ అధ్యక్షుడు మార్త బిక్షపతి, బిజెపి నాయకులు కానుగుల గోపీనాథ్, ఆలయ చైర్మన్ సాయిని దేశపతి, ఆలయ గురు స్వామీ మాణిక్యం బాపురావు తదితరులు పాల్గొన్నారు.

## అమిత్ షా మనువాద ఆలోచనలు మానుకోవాలి

**-దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలి**

**-ఆరూరి కుమార్ కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి**



వరంగల్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 19,(తరంగాలు)
పార్లమెంటులో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను కించపరిచే విధంగా కేంద్ర మంత్రి అమిత్ షా మాట్లాడిన తీరును నిరసిస్తూ కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వరంగల్ మున్సిపల్ కమిషనర్ ఆవరణలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన వ్యక్తం చేసినారుఈ సందర్భంగా అరూరి కుమార్ మాట్లాడుతూ కేంద్ర మంత్రి అమిత్ షా ఒంటినిండా మనువాద భావజాలాన్ని నింపుకొని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ని అవమానకరంగా మాట్లాడడం ఈ దేశ ప్రజల ఆత్మగౌరవాన్ని కించపరచడమేనని అన్నారు.ముఖ్యంగా ఈ దేశంలో ఉన్నటువంటి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు హక్కుల పరంగా బాధ్యతల పరంగా రక్షణలను కల్పిస్తూ వారి ఎదుగుదల కోసం అంబేద్కర్ రాసిన రాజ్యాంగం సర్వోన్నతమైనదని అది జీర్ణించుకోలేని మనువాద పాలకులు కులాధిపత్య,మతాధిపత్య భావజాలాన్ని విస్తరింప చేయడానికి సమ సమానత్వాన్ని ఆకాంక్షించిన అంబేద్కర్ ని విస్మరిస్తున్నారని ఇది భారత రాజ్యాంగ ఆకాంక్షలకు వ్యతిరేకమని అసమానతలను, అస్పృశ్యతులను సృష్టించడమే పనిగా ఈ మతోన్మాద పాలకులు పెట్టుకున్నారని.ప్రపంచ దేశాలు,ఐక్యరాజ్యసమితి వంటి అంతర్జాతీయ సంస్థలు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ని సర్వోన్నతమైనటువంటి మేధావి గా కీర్తిస్తుంటే మన దేశ పాలకులు మాత్రం తులనాడుతున్నారని అన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని కనుమరుగు చేయడంలో భాగంగానే అమిత్ షా ఈ వ్యాఖ్యలు చేసినట్లుగా పౌర సమాజం భావిస్తుందన్నారు.తక్షణమే అమిత్ షాను కేంద్ర మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు ఉసిల్ల కుమార్,ఆవుల ఉదయ్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## హోరా హోరీగా కబడ్డీ పోటీలు



మఠంపల్లి, డిసెంబర్ 19(తరంగాలు)
సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం అల్లిపురం గ్రామంలో ఇమ్మానియెల్ కమిటీ ఆధ్వర్యంలో క్రిస్మస్ సందర్బంగా ఏర్పాటు చేసిన రెండు నియోజకవర్గాల కబడ్డీ పోటీలు గురువారం హోరా హోరీగా కొనసాగుతున్నాయి. క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా కమిటీ సభ్యులు పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయడం జరిగింది. ఈయొక్క పోటీలు అర్ధరాత్రి వరకు కొనసాగుతాయని నిర్వహణ కమిటీ సభ్యులు తెలిపారు.

# ఎస్సీ వర్గీకరణ చెయ్యాల్సిందే

**-ఏబిసిడి వర్గీకరణ న్యాయమైంది**

**-దీనికి మిగతా అన్ని కులాలు సహకరించాల్సిందే**

**-వర్గాలుగా విడిపోయి కులంగా కలిసుందాం**

**-మాదిగ జర్నలిస్ట్ ఫోరం (ఎంజేయఫ్) రాష్ట్ర కార్యదర్శి జిల్లా రమేష్ బాబు**



వరంగల్ జిల్లా ప్రతినిధి,డిసెంబర్ 19,(తరంగాలు)
ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ పట్ల గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును గౌరవిస్తూ దేశంలోని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ఆయా రాష్ట్రాలలో వర్గీకరణ చేయాల్సిందేనని ఇది న్యాయమైన పోరాటమేనని తెలంగాణ రాష్ట్ర మాదిగ జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర కార్యదర్శి జిల్లా రమేష్ బాబు అన్నారు.దీనివలన ఎస్సీలలో ఉన్న మిగతా 58 ఉపకులాలకు సమన్యాయం జరుగుతుందని అప్పుడే డాక్టర్ బాబాసాహెబ్ కోరుకున్న సమ సమాజం ఏర్పడుతుందని రాజ్యాంగం ప్రకారం ఎవరు ఎంతో వారికి అంత వాటర్ రావాల్సిందేనని అలా చేసినప్పుడే రాజ్యాంగం ద్వారా అందిన ఫలాలు అందరికీ అందుతాయని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా బుధవారం రోజు హనుమకొండ కలెక్టర్ కార్యాలయంలో రాష్ట్ర హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ షమీం అక్తర్ అధ్యక్షతన ఏక సభ్య కమిషన్ ని కలిసి రమేష్ బాబు వినతి పత్రం అందజేశారు.జస్టిస్ తో మాట్లాడుతూ గతంలో 1994 బి95 సంవత్సరాలలో ఉషా మెహ్రా కమిషన్ అలాగే తర్వాత వచ్చిన రామరాజు కమిషన్లు కూడా వర్గీకరణ పట్ల వివరాలు సేకరించి వర్గీకరణ చేయడం సమంజసమేనని వివరణ ఇవ్వడం జరిగిందని మరోసారి గుర్తు చేశారు. ఎస్సీలలో మొత్తం 59 ఉపకులాలు ఉంటే దాంట్లో కేవలం ఒక వర్గం వారే ఎస్సీలకు సంబంధించిన అన్ని అవకాశాలను తీసుకుంటున్నారని దీని ద్వారా మిగతా 58 ఉపకులాలకు అన్యాయం జరుగుతుందని కేవలం వర్గీకరించడం వల్లనే మిగతా అన్ని ఉపకులాలకు న్యాయం జరుగుతుందని దీనికి ఎస్సీ కులాలతో పాటు మిగతా అన్ని కులాలు కూడా తమ సహకారాన్ని అందించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాదిగ జర్నలిస్ట్ ఫోరం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు జోగుల కుమార్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు కంజర్ల భాస్కర్,వరంగల్ జిల్లా అధ్యక్షుడు పసునూరి మురళి,ఉపాధ్యక్షులు సదరం రామారావు,ప్రధాన కార్యదర్శి నాగరాజు సంయుక్త కార్యదర్శి కన్నాల రవి,కోశాధికారి గాదె నవీన్ హనుమకొండ జిల్లా



ఉపాధ్యక్షులు రమేష్,మధు, బాబు,కార్యదర్శులు వడ్డేపల్లి రాజు,బొక్క రాజు తదితరులు పాల్గొన్నారు.

# హోంమంత్రి అమిత్ షా ను వెంటనే బర్తరఫ్ చేయాలి

**-రాజ్యసభలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు సిగ్గుచేటు**

**-జాంబవ వారసులం**




తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :
పార్లమెంట్ సాక్షిగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ను వెంటనే బర్తరఫ్ చేయాలని జాంబవవారసులం సభ్యులు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు."జాంబవవారసులం" సభ్యుల ఆధ్వర్యంలో ఖమ్మం జడ్పీ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహం ఎదుట గురువారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చేసిన చట్టం, హక్కుల ద్వారా రాజకీయాల్లోకి ఆపై అధికారంలోకి వచ్చి మంత్రి పదవులు అనుభవిస్తూ అంబేద్కర్ నే చులకన చేసి మాట్లాడుతూ... తల్లి పాలు తాగి రొమ్ము గుద్దుతున్నారని దుయ్యబట్టారు. ఈ వ్యాఖ్యలతో మోడీ దళితుల పట్ల చిత్తశుద్ధితో ఉన్నామని కపట నాటకాలు ఆడుతూనే తన సహచర మంత్రులతో మనువాద వ్యక్తులతో విష ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. భారత రాజ్యాంగం పట్ల, దళితుల పట్ల బీజేపీ పార్టీకి, ఆ పార్టీ నేతలకు ఉన్న చిత్తశుద్ధి స్పష్టమవుతుందని విమర్శించారు. ప్రపంచంలోని అనేక దేశాల రాజ్యాంగాలను అవపోషన పట్టి భారత రాజ్యాంగాన్ని రచించి అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా వెలుగొందడానికి అంబేద్కర్ కారకుడయ్యాడని కొనియాడారు. ప్రపంచ దేశాలు విశ్వజ్ఞానిగా అంబేద్కర్ ను కొనియాడుతున్నారని తెలిపారు. అటువంటి అంబేద్కర్ పై అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు బాధ్యత వహిస్తూ ప్రధాని నరేంద్ర మోడీ యావత్ దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా హోం మంత్రి పదవి నుంచి అమిత్ షాను తొలగించాలని అన్నారు. లేనియెడల దశలవారిగా ఆందోళనలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో మరికంటి కన్నారావు, బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి బుర్రా ఉపేంద్ర సాహు, దళిత బహుజన నాయకుడు జక్కుల రాజేష్, పెనుగూరి కోటేశ్వరరావు, ఆరెంపల అంబెద్కర్, కేదాస్ కృష్ణ, నెమలి కిషోర్, మాతంగి అనిల్, వూటుకూరి నాగేశ్వరరావు, వరకాల నాగరాజు, తోళ్ల శ్రీను, కంభంపాటి రాజారత్నం, మహిళా సంఘం నాయకురాలు మామిడాల ఝాన్సీ, కాంపాటి ప్రభుదాస్, పల్లెపొంగు విజయ్, పరిమల రాము, మట్టే నగేష్, నేలమర్రి రామారావు, తప్పెట్ల భాస్కర్, కోట జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# వర్గీకరణ వద్దు అని కమిషన్ కు ఫిర్యాదు

**-కమిషన్ కు ఫిర్యాదు చేయకుండా మాల నాయకుల అరెస్టు ప్రభుత్వం కుట్ర**

**-రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణ విషయం వెనుకకు తగ్గకుంటే రాష్టం అగ్నిగుండమే**

**-నూతన జిల్లాలో కూడ కమిషన్ఫిర్యాదు లు తీసుకోవాలి**

**డా పసుల రాంమూర్తి జాతీయ అధ్యక్షులు**




వరంగల్ జిల్లా ప్రతినిధి,డిసెంబర్ 19,(తరంగాలు)
మాలమహానాడు ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో తెలంగాణ ఎస్ సి వర్గీకరణ కమిషన్ జస్టిస్ మహ్మద్ శమిమ్ అక్తర్ కు వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం లో రాజ్యాంగనిక విరుద్దంగా సుప్రీం కోర్టు తీర్పును లెక్కకు తీసువద్దు అని వర్గీకరణ వద్దు అని పిర్యాదు జాతీయ అధ్యక్షులు డా పసుల రాంమూర్తి చేయడం జరిగింది. జాతీయ అధ్యక్షులు డా పసుల రాంమూర్తి మాట్లాడుతూ వర్గీకరణ పై సుప్రీం కోర్టు తీర్పు రాజ్యాంగానికి విరుద్దంగా ఉంది అన్నారు 341 ఆర్టికల్ ద్వారా పార్లమెంట్ లో బిల్లు పెట్టాలని అన్నారు పార్లమెంట్ ద్వారా సాధ్యం కానీ వాటిని మనువాద బీజేపీ పార్టీ వారికీ అనుకూలంగా సుప్రీం కోర్టు ద్వారా లోపాయి కారి తనంతో చేయుంచుకుంటున్నాయని మండిపడ్డారు ఉదాహరణ రామమందిరం కూడ అదే పద్దతి ని ఉపయోగించారు అన్నారు ఉమ్మడి జిల్లాలు నూతన జిల్లాలలో కూడా కమిషన్ ఫిర్యాదు లు తీసుకోవాలన్నారు సుప్రీం కోర్టు తీర్పే తప్పు మళ్ళీ కమిషన్ ఎందుకు అని మండిపడ్డారు.సుప్రీం కోర్టు తీర్పు రాజ్యాంగం లోబడి పని చేయాలి కానీ రాజ్యాంగం ద్వారా సాధ్యం కానీ వాటిని సుప్రీం కోర్టు ద్వారా లోపాయి కారం చేస్తున్నవి ఎస్ సి వర్గీకరణ చేయాలంటే 341 ఆర్టికల్ ద్వారా సాధ్యమవుతుంది ఆలా పార్లమెంట్ సభ్యులు తిరస్కరించారు.కాబట్టి మనువాద బీజేపీ పార్టీ సుప్రీం కోర్టు ద్వారా రాష్టాలకు వర్గీకరణ చేసుకోవచ్చు అని చెప్పించి నట్లు భావిస్తున్నాము అని తెలిపారు ఎస్ సి లు 15 శాతం నుండి 30 శాతం వరకు జనాభా పెరిగినామన్నారు.ఆ ప్రకారం తమ రిజర్వేషన్ పెంచాలని మీకు విజ్ఞప్తి చేస్తున్నాం అని అన్నారు.వర్గీకరణ ప్రయత్నం రాష్ట్ర ప్రభుత్వ విరామించు కోవాలి అన్నారులేని పక్షం రాష్టం అగ్ని గుండం గా మారుస్తామన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని మాల నాయకులను అక్రమంగా అరెస్టు చేసి కమిషన్ కు వర్గీకరణ పై అభిప్రాయం చెప్పకుండా రాష్ట్ర ప్రబుత్వం కుట్ర చేసింది అన్నారు వినతి పత్రం ఇచ్చిన వారు జాతీయ కార్యదర్శి పసుల యాదగిరి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుంటి వీర ప్రకాష్ రాష్ట్ర కార్యదర్శి సూరసి విక్రమ్ మార్త తిరుపతి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు మన్నే కరుణాకర్ తుప్పురి రంజిత్ జిల్లా కార్యదర్శి కారు శ్రీపాల్,దావా మణిదీప్ తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు Tharangalu Daily News Paper RNI. TELTEL/2022/83463

# జిల్లా కాంగ్రెస్ కమిటీ మరియు జిల్లా ఎస్ సి సెల్ ఆధ్వర్యంలో కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మ దగ్ధం

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
ఏఐసిసి ఆదేశాల మేరకు ఎ ఐ సి సి ఎస్సీ విభాగం,టిపిసిసి ఎస్సీ విభాగం పిలుపు మేరకు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి హెూం శాఖ మంత్రివర్యులు అమిత్ షా దిష్టిబొమ్మ తో ప్రదర్శనగా వెళ్లి పాత బస్టాండ్ సెంటర్ ముందు రాస్తారోకో నిర్వహించి దిష్టిబొమ్మ దహనం చేసిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్.జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య పాల్గొన్నారు.జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ....భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ పై రాజ్యసభలో కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాను.వెంటనే కేంద్ర మంత్రివర్గం నుంచి హెూం శాఖ మంత్రి అమిత్ షా ను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తున్నాను.దేశ ప్రజలకు తక్షణమే క్షమాపణ చెప్పాలని డా.,బి.ఆర్.అంబేద్కర్ అంటే గౌరవం లేదు విలువలేదు రాజ్యసభలో అంబేద్కర్ను చిన్నచూపు చూడడం సిగ్గుచేటు రాజ్యాంగంపై ప్రమాణం చేసే కేంద్ర మంత్రిగా ఈనాడు మీరు చలామణి అవుతున్నారు అది మరిచి ఒక దళిత వర్గానికి చెందిన మేధావిని అవమానకరంగా రాజ్యసభలో మాట్లాడటం అనేది తగదని వెంటనే భారత ప్రజలకు క్షమాపణ చెప్పి కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేయాలని మా ప్రధాన డిమాండ్ గా మేము కోరుతున్నాం. రాజ్యసభలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని అవమాన పరుస్తూ ఇలాంటి వ్యాఖ్యలు చేశారంటే మీ పార్టీకి మీకు మీ మంత్రి వర్గానికి దళితులు అంటే ఎంత చిన్నచూపో అర్థం అవుతుంది కానీ ఈనాడు అంబేద్కర్ అంటే ఒక దళిత వర్గానికి చెందిన వ్యక్తి కాదు యావత్ భారత దేశ ప్రజల ఆకాంక్ష ఆరాధ్య



దైవం అని మీరు గుర్తు చేసుకోవాలి.ఈనాడు భారతదేశంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని దేవుడు లాగా అందరూ ఆరాధిస్తారు,మన భారతదేశ సంస్కృతి ఆంధ్రప్రదేశ్లో గోదావరిపై ధవళేశ్వరం ఆనకట్ట నిర్మించిన సర్ ఆర్థర్ కాటన్ విగ్రహాన్ని నిర్మించి ఇప్పటికి అతనిని దేవుడులాగా ఆరాధిస్తున్నారు. ఇది మన భారతదేశ సంస్కృతి అది మీరు మరిచి మోడీ జపం చేస్తూ పరిపాలనను పక్కకు పెట్టి కాలయాపన చేస్తున్నారు.ఇండియా కూటమి సభ్యులు సభలో అంబేద్కర్ గారి గురించి మాట్లాడితే అది తప్పుగా భావించి ప్రతిపక్షాలను నీరుగార్చే విధంగా అవమానపరచటం సభను తప్పుదోవ పట్టించడం కోసం ఇలాంటి వ్యాఖ్యలు చేసి దేశ ప్రజలను అవమానిస్తున్నారు.11 ఏళ్ల మీ పరిపాలనలో దేశానికి ఏ ఒక్క మంచి పని చేయకపోగా రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేయడం కోసం రాజ్యాంగాన్ని రూపుమాపటం కోసం మీరు పడుతున్న తపన దాన్ని ఖండిస్తున్న ప్రతిపక్ష నాయకులపై మీ అక్కసు బయటపడుతుంది సభ సజావుగా జరిగితే మీరు తీసుకొచ్చే తప్పుడు బిల్లులన్నీ పాస్ చేసుకోవడం కోసం సభను తప్పుదోవ పట్టించే విధంగా దేవుడైన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ని రాజ్యసభల అవమానపరచడం ఇది దేశానికే చీకటి రోజుగా భావిస్తున్నానన్నారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు, జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, రాష్ట్ర ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు వడ్డేబోయిన నరసింహారావు, జిల్లా జిల్లా మహిళా,మైనారిటీ,సేవాదళ్ అధ్యక్షులు దొబ్బల సౌజన్య,సయ్యద్ ముజాహిద్ హుస్సేన్,సయ్యద్ గౌస్,కార్పొరేటర్లు మలీదు వేంకటేశ్వరరావు, లకావత్ సైదులు నాయక్, మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, మద్దినేని రమేష్, జిల్లా ఐఎన్టీయూసీ, ఓబిసి సెల్ ఉపాధ్యక్షులు గజ్జి సూర్యనారాయణ, బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, చంద్రిక,కాళంగి కనకరాజు, షేక్ వాసిం భాయ్, చంద్రగిరి నగేష్, నారపోగు సుదర్శన్, భూక్యా సురేష్ నాయక్,పాషా, రాకేష్,కందుల శ్రీనివాస్, కొలిపొంగు రమేష్, చింతపల్లి రామయ్య, అన్వేష్ గౌడ్, యాసబోయిన శ్రీశైలం,బెజ్జం గంగాధర్, జాని, తోళ్ళ రాకేష్,తాళ్ళ వేంకటేశ్వర్లు, కొండా శ్రీను,రాయబారపు కవిరాజు తదితర నాయకులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు టిపిసిసి సభ్యులు, జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, రాష్ట్ర ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు వడ్డేబోయిన నరసింహారావు, జిల్లా జిల్లా మహిళా,మైనారిటీ,సేవాదళ్ అధ్యక్షులు దొబ్బల సౌజన్య,సయ్యద్ ముజాహిద్ హుస్సేన్,సయ్యద్ గౌస్,కార్పొరేటర్లు మలీదు వేంకటేశ్వరరావు, లకావత్ సైదులు నాయక్,మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు,మద్దినేని రమేష్, జిల్లా ఐ ఎన్ టి యు సి, ఓ బి సి సెల్ ఉపాధ్యక్షులు గజ్జి సూర్యనారాయణ, బమ్మిడి శ్రీనివాస్ యాదవ్,చంద్రిక,కాళంగి కనకరాజు, షేక్ వాసిం భాయ్, చంద్రగిరి నగేష్, నారపోగు సుదర్శన్, భూక్యా సురేష్ నాయక్,పాషా, రాకేష్ ,కందుల శ్రీనివాస్, కొలిపొంగు రమేష్, చింతపల్లి రామయ్య, అన్వేష్ గౌడ్,యాసబోయిన శ్రీశైలం,బెజ్జం గంగాధర్, జాని తొళ్ళ రాకేష్ తాళ్ల వెంకటేశ్వర్లు కొండా శ్రీను రాయబారపు కవి రాజు తదితర నాయకులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ నామస్మరణే ఈ దేశ ప్రజల రక్ష

**-సకల జనులకు మార్గదర్శి అంబేద్కర్**
**-అమిత్ షా మనువాద ఆలోచనలు మానుకోవాలి**
**-దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలి**
**-అంబేద్కర్ వాదం శాస్త్రీయమైనది**




**చెన్నూర్, డిసెంబర్ 19. (తరంగాలు)**
మంచిర్యాల జిల్లా కేంద్రంలో డా"అంబేద్కర్ చౌరస్తా లో దళిత బహుజన అన్ని సంఘాల ఆధ్వర్యంలో కేంద్ర మంత్రి అమిత్ షా దిష్టి బోమ్మను దహనం చేయడం జరిగింది. నిన్న నిండు పార్లమెంట్ లో కేంద్ర మంత్రి స్థానంలో ఉన్న అమిత్ షా గారు సభలో భారత రాజ్యాంగ నిర్మాత అయిన డా" బాబాసాహెబ్ అంబేద్కర్ గారిని భారత రాజ్యాంగాన్ని అవమానిస్తూ కించపరుస్తూ హేళనగా తన దొరా అహంకారాన్ని చూపిస్తూ పదే పదే సభలో భారత రాజ్యాంగం కోసం డా"అంబేద్కర్ కోసం అనే బదులు దేవుడిని మొక్కుతే కోరికలైనా తీరుస్తాడు అంటూ స్వార్గానికి పోతారు అని సంబోధిస్తూ భారత దేశ ప్రజలందరికి స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వాన్ని మరియు సోదర భావాన్ని పెంపొందించే భారత రాజ్యాంగాన్ని అవమానిస్తూ బాబాసాహెబ్ గారిని హేళన చేస్తూ మాట్లాడారు.పలు సంఘాల నాయకులు మాట్లాడుతూ ఈ రోజు భారతదేశంలో అందరూ స్వేచ్ఛగా, సమానత్వంగా, ప్రేమ పూర్వక వాతావరణం, లో జీవిస్తున్నందుకు కారణమైన భారత రాజ్యాంగాన్ని నిర్మించిన బాబాసాహెబ్ అంబేద్కర్ గారిని అవమానించిన కేంద్ర మంత్రి అమిత్ షా గారు తన కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేసి భారత దేశ ప్రజలందరికి క్షమాపణ చెప్పి డా"అంబేద్కర్ గారి ప్రతిమా మరియు భారత రాజ్యాంగం ముందు ముక్కు భూమికి రాసి తక్షణమే భారత దేశ ప్రజలందరికి క్షమాపణ చెప్పాలి అని డిమాండ్ చేసారు అంతేకాకుండా డా"అంబేద్కర్ గారిని భారత రాజ్యాంగాన్ని ఎవరు తుళనాడిన ఉపేక్షించే ప్రసక్తే లేదని హేచ్చరించారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దుర్గం సిద్ధార్థ రామ్మూర్తి గారు కేవీపీస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దూర్కే మోహన్ గారు ఎం ర్ పి ఎస్ గొడిసేల దాశరతం, మాల మహానాడు అఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు జూపాక సుదీర్, దేవి సత్యం, ఎడ్ల కిష్టయ్య, గడ్డం సత్యం, సిఐటియు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్, దేవి పోశం, పుట్ట మధు, చిప్పకుర్తి శ్రీనివాస్, బీఎస్పీ బోస్, పలిగిరి కనకరాజు, పొట్ట మధుకర్, రత్నం బాబురావు, కట్ కూరి మహేందర్, గోదారి లింగమూర్తి, జై భీమ్ రామ్ చెందార్, తదితరులు పాల్గొన్నారు.

# భక్త రామదాసు కళాక్షేత్రం ఆధునీకరణకు డిపిఆర్ తయారు చేయాలి

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**-సౌండ్,లైటింగ్,వాల్ పెయింటింగ్ ఏర్పాటుతో ఆకర్షణీయంగా కళాక్షేత్రం ఆధునీకరణ**
**-ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లకు ధీటుగా భక్త రామదాసు కళా క్షేత్రాన్ని తీర్చిదిద్దాలి**
**-భక్త రామదాసు కళా క్షేత్రాన్ని సందర్శించి పరిశీలించిన జిల్లా కలెక్టర్**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
ఖమ్మం నగరంలో సాంస్కృతిక ప్రదర్శనలకు వేదికగా ఉన్న భక్త రామదాసు కళా క్షేత్రాన్ని ఆధునీకరణ చేసేందుకు డిపిఆర్ తయారు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ నగరంలోని శ్రీ భక్త రామదాసు కళా క్షేత్రాన్ని సందర్శించి కళా క్షేత్రంలో చేపట్టిన ప్రూఫ్ లీకేజీ, మరమ్మత్తు పనులు, ఎంట్రీ కలర్ వాష్ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...కళలకు,కళాకారులకు పుట్టినిల్లు అయిన ఖమ్మం జిల్లాలో ఉన్న శ్రీ భక్త రామదాసు కళా క్షేత్రాన్ని ఆధునీకరించి ప్రైవేట్ ఫంక్షన్ హాల్ కు ధీటుగా తయారు చేయాలన్నారు.భక్త రామదాసు కళా క్షేత్రంలో ఇంటీరియర్ మరింత ఆకర్షణీయంగా తయారు చేయడం, సౌండ్, ఆడియో వ్యవస్థను మెరుగుపర్చడం, డయాస్ ఏర్పాటు, పూర్తి స్థాయిలో లైటింగ్ ఏర్పాటుకు చర్యలు, గోడలకు ఆకర్షణీయమైన వాల్ పెయిటింగ్స్, సీటింగ్ అరేంజ్మెంట్స్, కళాక్షేత్రం బయట పరిసరాల్లో గ్రీనరికి చర్యలు వంటి వివిధ అంశాలకు సంబంధించి హైదరాబాద్ నుంచి ఆర్కిటెక్చర్ ను పిలిపించి డిజైన్ మోడల్ రూపొందించి డిపిఆర్ తయారు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట జెడ్పి సీఈఓ దీక్షా రైనా,డిప్యూటీ ఇంజనీర్ మహేష్ బాబు,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అమిత్ షా భారత ప్రజలకు క్షమాపణ చెప్పాలి

**-అంబేద్కర్ ని అవమానించడం హేయమైన చర్య**
**-బేషరతుగా క్షమాపణ చెప్పాలంటూ సీపీఎం నాయకుల డిమాండ్**



**చెన్నూర్, డిసెంబర్ 19. (తరంగాలు)**
చెన్నూర్ కొత్త బస్టాండ్ ఎదుట పార్లమెంటులో అంబేద్కర్ని అవమానపరిచిన బీజేపీ కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షాను భర్తరఫ్ చేయాలని, ఆయన మాటలు వెనక్కి తీసుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఎం చెన్నూరు మండల కమిటీ ఆధ్వర్యంలో అమిత్ షా దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సీపీఎం ఏరియా కార్యదర్శి బోడెంకి చందు మాట్లాడుతూ, పార్లమెంటులో పదే పదే అంబేద్కర్ను గురించి మాట్లాడే బదులు దేవుణ్ణి ఏడుసార్లు స్మరించుకుంటే స్వర్గం చూస్తారని అగ్రకుల దురాహంకారంతో అంబేద్కర్ను అవమానపరిచే విధంగా మాట్లాడాటాన్ని తీవ్రంగా కండిస్తున్నామని, బీజేపీ ప్రభుత్వం అధికారంలో వచ్చిన నాటినుండి నేటి వరకు రోజు రోజుకు రాజ్యాంగం మీద దాడి పెరిగిపోతుందని, దానిలో భాగంగానే ఈరోజు అమీషా పార్లమెంటులో మాట్లాడడం జరిగిందని, తక్షణమే బేషరాతుగా భారత ప్రజానీకానికి క్షమాపణ చెప్పాలని, దీనిని ప్రజలు ప్రజాస్మిక వాదులు ఖండించాల్సిన అవసరం ఎంతైనా ఉందని విజ్ఞప్తి చేస్తున్నామని, భారత రాజ్యాంగం ప్రకారం అమిత్ షా, ప్రధానమంత్రి మోడీ, రాజ్యాంగం వల్లనే మంత్రి పదవి అనుభవిస్తున్నారని ఆయన గుర్తు చేశారు. భారత ప్రజలకు క్షమాపణ చెప్పని ఎడల పెద్ద ఎత్తున పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటం నిర్వహిస్తామని చందు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు మోహన్, పాయిరాల రాములు, ఉమారాణి, యామిని, తుమ్మ రేణుక, సత్యం తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఏబిసిడి వర్గీకరణ కమిషన్ కి సమ్మతి తెలిపిన

**-వాల్మీకి ఆలిండియా సఫాయి మజ్దూర్ కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి సోదా రామకృష్ణ**



**పరకాల డిసెంబర్ 19 తరంగాలు**
గురువారం రోజున హనుమకొండ జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో విచ్చేసినటువంటి జస్టిస్ షమీం అక్తర్ రిటైర్డ్ హైకోర్టు జడ్జి కమిషన్ ఎస్సీ వర్గీకరణ ఏబిసిడి వర్గీకరణ కమిషన్ కి ఎస్సీ ఏబిసిడి వర్గీకరణకు చట్టబద్ధతుగా కల్పించాలని సమ్మతిని తెలుపుకుంటూ గురువారం రోజున సోదా రామకృష్ణ వాల్మీకి ఆలిండియా సఫాయి మజ్దూర్ కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి మరియు తెలంగాణ వాల్మీకి యూత్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షుడు రాష్ట్ర బాధ్యులు లతో కలిసి ఎస్సీ వర్గీకరణ ఏబిసిడి కి అనుకూలంగా మద్దతిస్తూ ఏబిసిడి వర్గీకరణ చట్టబద్ధత కల్పించాలని అందులో మెహత్తర్ సమాజానికి వారి జనాభా తమాషా ప్రాతిపదికన విద్యా, ఉద్యోగ ఇతర రంగాలలో సముచిత స్థానం కల్పించాలని రిటైర్డ్ జడ్జ్ ఏబిసిడి వర్గీకరణ కమిషన్ ని వినతి పత్రంతా విన్నవించుకోవడం జరిగింది. వీరితోపాటు హనుమకొండ జిల్లా వాల్మీకి సంఘ అధ్యక్షుడు అమిత్ బహుత్, విజయ బహుత్, ఆకాష్ కాకుడా, రాజు బహుత్, రమేష్, ఇతరులు పాల్గొన్నారు.

# ఏసిపి నీ సన్మానించిన పరకాల ఎంపీడీవో



**పరకాల డిసెంబర్ 19 తరంగాలు**
పరకాల ఏసీపీని మర్యాద పూర్వకంగా కలిసిన యంపిడీఓ ఇటీవల బదిలీ పై పరకాలకు వచ్చిన ఏసీపీ సతీష్ ను మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువా పుష్ప గుచ్చంతో ఘనంగా సన్మానించారు


# హనుమాన్ కాటన్ మిల్లును అకస్మిక తనికి చేసిన

## వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి



**పరకాల డిసెంబర్ 19 తరంగాలు**
గురువారం రోజున స్థానిక పరకాల వ్యవసాయ మార్కెట్ పరిధిలోని హనుమాన్ కాటన్ మిల్లును అకస్మిక తనిఖీ చేసి అందులో జరుగుతున్నటువంటి ప్రవేట్, సిసిఐ పత్తి కొనుగోలు పర్యవేక్షించినటువంటి పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి.

# అంబేద్కర్ పై కేంద్ర హెూంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ఖండించిన మహేష్ మాదిగ



**సూర్యాపేట జిల్లా బ్యూరో డిసెంబర్ 19, తరంగాలు**
పార్లమెంటులో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పై కేంద్ర హెూంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు మాదిగ జర్నలిస్టుల ఫోరమ్ జిల్లా సంయుక్త కార్యదర్శి కొమ్ము మహేష్ మాదిగ తెలిపారు భారత రాజ్యాంగ నిర్మాత,దేశానికి దిశానిర్దేశం చేసిన మహానీయుడైన అంబేద్కర్ ను అమిత్ షా అవమానించారని,పార్లమెంట్ లోనే ఆయనను, ఆయన రూపుదిద్దిన రాజ్యాంగాన్ని అవమానించడం దారుణమని రాజ్యాంగాన్ని అవమానపరిచిన అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలనీ పేర్కొన్నారు భారత దేశం లో అంబేద్కర్ పేరు ప్రస్తావించడాన్ని ఎంతో గౌరవంగా భావిస్తారని, కోట్లాది మంది భారత దేశ ప్రజల , అణగారిన వర్గాల ప్రజల ఆత్మగౌరవాలకు స్వచ్ఛ,సమానత్వా,హక్కులకు అంబేద్కర్ ప్రతీక అని మహేష్ మాదిగ వ్యాఖ్యానించారు. మన హృదయాలలోమన పెదవులపై ఆనందంతో ఆయన నామాన్ని జపించుదాం అని మహేష్ మాదిగ పిలుపునిచ్చారు.

# కన్నుల పండువగా అయ్యప్ప మహా పడిపూజ

## ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వాములకు అన్నదానం



**వర్ధన్నపేట,19డిసెంబర్,తరంగాలు:**
స్వామియే శరణం అయ్యప్పా..శరణం శరణం అయ్యప్పా.. స్వామి శరణం అయ్యప్పా అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో వర్ధన్నపేట సాయిబాబా ఆలయ పరిసరాలు మార్మోగాయి.గురువారం వర్ధన్నపేట పట్టణంలోని శ్రీ సాయి బాబా మందిరంలో ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అధినేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ అయ్యప్పస్వామి మహాపడి పూజ మహెూత్సవం అంగ రంగ వైభవంగా జరిగింది.కోమాండ్ల వెంకట్ రెడ్డి గురుస్వామి నేతృత్వంలో జరిగిన పూజా కార్యక్రమంలో సుమారు ఐదు వందల మంది అయ్యప్ప స్వాములు పాల్గొని అయ్యప్ప నామ స్మరణం,భజన పాటలు,భక్తి గీతాలను ఆలపించారు.అనంతరం,స్వాములకు,భక్తులకు అన్నదాన కార్యక్రమం జరిగింది.అనంతరం ఆలయ నిర్వాహకులు తుమ్మల శ్రీధర్ మాట్లాడుతూ సాయిబాబా ఆలయంలో అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమం నిర్వహించడం సంతోషకరమని,దాతలు శ్రీనివాస్ రెడ్డి సహకారంతో స్వాములకు,భక్తులకు అన్నదానం చేయడం జరిగిందన్నారు.అదేవిదంగా ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ అధినేత శ్రీనివాస్ రెడ్డి శ్రీ సాయిబాబా ఆలయ అభివృద్ధికి కూడా తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప మాలదారులు తుమ్మల కుమారస్వామి,గడ్డం సంతోష్,రాజు, ఆలయ కమిటీ సభ్యులు తోటకూరి శ్రీధర్,విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు



**నడికూడ డిసెంబర్ 19 తరంగాలు**
నడికూడ మండల కేంద్రంలోని గొల్లపల్లి రోడ్డమ్ ద్వారా మండల ప్రజలు నిత్యం హనుమకొండ, తదితర ప్రాంతాలకు వెళ్లే మార్గంలో ప్రమాదాల బారిన పడుతున్నారని, ప్రజల సమస్యను పరిష్కరించాలని ఒక్క మాట చెప్పడంతోనే పెద్దమనస్సుతో పరకాల అభివృద్ధి ప్రదాత, ప్రజలు మెచ్చిన జనహృదయ నేత ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి వెంటనే స్పందించి బ్రిడ్జి కల్వర్టుకు మంజూరు అయిందని త్వరలోనే బ్రిడ్జి పనులు ప్రారంభమవుతాయని కల్వర్టుకు మంజూరు చేసినందుకు ముందు చూపుతో పరకాల నియోజకవర్గం అభివృద్ధికి అహర్నిశలు కష్టపడుతూ, నడికూడ మండల అభివృద్ధికి బాటలు వేస్తూ,ముందుకు సాగుతున్న పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి కి మండల ప్రజల తరపున నడికూడ గ్రామ, మండల కాంగ్రెస్ నాయకుల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామని కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కుడ్ల మలహాల్ రావు తెలిపారు.

# వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజా సంక్షేమం ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ధ్యేయం

- అసెంబ్లీలో నియోజకవర్గ అభివృద్ధి పై గలమెత్తిన ఏకైక నాయకుడు
- ఏడాదిలో రెండుసార్లు జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో కీలక అంశాలపై చర్చ
- కాంట్రాక్టు పనుల కోసమే పరితపించిన గత పాలకులు
- వర్ధన్నపేట మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య



**వర్ధన్నపేట,19డిసెంబర్,తరంగాలు:**
ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాజకీయాల్లోకి అడుగుపెట్టి నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో వర్ధన్నపేట ఎమ్మెల్యే గా కేఆర్ నాగరాజు గెలుపొంది అనుక్షణం ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రజా ప్రభుత్వంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నారని వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం అధ్యక్షులు, వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య అన్నారు. గురువారం వర్ధన్నపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య,మాజీ జడ్పీటీసీ సభ్యులు కమ్మగోని ప్రభాకర్ గౌడ్,పట్టణ అధ్యక్షులు మైస సురేష్ కుమార్,జిల్లా నాయకులు శ్రీపాద సతీష్,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు పత్రి భాను ప్రసాద్ లు పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలో రెండుసార్లు నిర్వహించిన అసెంబ్లీ సమావేశాల్లో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు నియోజకవర్గ ప్రజల అకాంక్షలకు అనుగుణంగా ప్రజల సమస్యల పరిష్కారం కోసం అసెంబ్లీలో గలమెత్తి చిత్తశుద్ధిని చాటుకున్నారని అన్నారు. మొదటి అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఐనవోలు మండలంలోని పెరుమాండ్ల గూడెం గ్రామానికి చెందిన రైతులపై కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేసిన అంశాన్ని లేవనెత్తి రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ప్రభుత్వం చొరవ చూపాలని కోరారని,అదేవిదంగా ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణంలో భాగంగా భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం అందేవిధంగా ప్రభుత్వం చొరవ చూపాలని అసెంబ్లీ సాక్షిగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ద్వారా ప్రభుత్వానికి విన్నవించారని తెలిపారు.ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లో ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు వర్ధన్నపేట మున్సిపాలిటీలో విలీనం చేసిన తాండాలను, మున్సిపాలిటీ నుండి తొలగించి గ్రామ పంచాయతీలుగా మార్చాలని కోరడం ఆయన చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు.ఇప్పటి వరకు వర్ధన్నపేటలో ఏ ఎమ్మెల్యే కూడా వర్ధన్నపేట నియోజకవర్గం పట్ల పూర్తి అవగాహనతో అసెంబ్లీలో మాట్లాడలేదని,నియోజకవర్గ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ఇచ్చిన మాటకు కట్టుబడి ఒక్కో సమస్యను పరిష్కరించే దిశగా ఎమ్మెల్యే నాగరాజు పని చేస్తున్నారని తెలిపారు.గత బిఆర్ఎస్ పాలనలో పదేళ్లు ఎమ్మెల్యే అనే పదివిని అనుభవిస్తూ కేవలం కాంట్రాక్టు పనులు,వాటి బిల్లుల మంజూరు కోసం మాత్రమే ఎమ్మెల్యే పని చేశారని,నియోజకవర్గ ప్రజల అవసరాలను ఏ మాత్రం పట్టించుకోలేదని ఆరోపించారు.ఎమ్మెల్యే నాగరాజుకు,ప్రజా ప్రభుత్వానికి ప్రజల్లో వస్తున్న ఆదరణను చూసి బిఆర్ఎస్,బీజేపీ నాయకులు తమ ఉనికిని కాపాడుకునేందుకు అబద్దపు ప్రచారాలు చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారని విమర్శలు గుప్పించారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి సతీష్,తూల్ల రవి, సూరారాపు నిరంజన్,కొండేటి మధుకర్,దిలీప్, తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఝాన్సీరెడ్డి పరామర్శ





**తొర్రూరు,19డిసెంబర్,తరంగాలు:**
మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ ఝాన్సీరెడ్డి పరామర్శించారు.తొర్రూరు మండలం చెర్లపాలెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ధర్మారపు మహేందర్ తల్లి బక్కమ్మ ఇటీవల మృతిచెందగా గురువారం వారి దశదిన కర్మ కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు.ఝాన్సీ రెడ్డి వెంట తొర్రూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అనుమాండ్ల తిరుపతి రెడ్డి,బ్లాక్ అధ్యక్షులు హామ్యా నాయక్,మండల అధ్యక్షులు సుంచు సంతోష్,సీనియర్ నాయకులు అనుమాండ్ల నరేందర్ రెడ్డి,గంజి విజయపాల్ రెడ్డి, తొర్రూరు పట్టణ అధ్యక్షులు సోమ రాజశేఖర్,గ్రామ అధ్యక్షులు నాగిరెడ్డి,గ్రామ సీనియర్ నాయకులు, యూత్ నాయకులు తునం శ్రవణ్,పెద్ది ప్రవీణ్, తదితరులు ఉన్నారు.

# కమిషన్ చైర్మన్ కి వినతి పత్రం అందజేసిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు

- హనుమకొండ జిల్లా కేంద్రంలో 14 మండలాలలో 18 నుంచి 22% మాదిగలు ఉంటారు
- వర్గీకరణ లేకపోవడం వల్ల మాదిగలకు అన్యాయం జరుగుతుంది
- మాదిగ, మాదిగ ఉపకులాలకు తక్కువ శాతం ఉద్యోగాలు





**పరకాల డిసెంబర్ 19 తరంగాలు**
హనుమకొండ జిల్లా హనుమకొండ కలెక్టరేట్ కార్యాలయంలో ఎస్సీ వర్గీకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏక సభ్య కమీషన్ గురువారం ఉమ్మడి వరంగల్ జిల్లా హనుమకొండ కలెక్టరేట్ కార్యాలయంలో విచారణ కమిషన్ డా జస్టీస్ షమీమ్ అఖ్తర్ షెడ్యూల్డు కులాల ఉపవర్గీకరణపై వివరణాత్మక అధ్యయనం జిల్లా ఉమ్మడి వరంగల్ హనుమకొండ కలెక్టరేట్ కార్యాలయము నందు విచారణ వచ్చిన డాక్టర్ జస్టిస్ శమీమ్ అత్తర్ ని కలిసి మాదిగలకు మాదిగ ఉప కులాలకు జరుగుతున్న అన్యాయం మొన్న జరిగిన డీఎస్సీ లో కూడా మాదిగ మాదిగ ఉపకులాలకు తక్కువ శాతం ఉద్యోగాలు అవకాశాలు వచ్చినయని షెడ్యూల్ కులాల వర్గీకరణ లేకపోవడం వల్ల 58 కులాలకు జరుగుతున్న అన్యాయం మరియు హనుమకొండ జిల్లా కేంద్రంలో 14 మండలాలలో 18 నుంచి 22% మాదిగలు ఉంటారని వర్గీకరణ లేకపోవడం వల్ల మాదిగలకు అన్యాయం జరుగుతుందని కమిషన్ చైర్మన్ కి వినతి పత్రం అందజేసిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జన్మ దినేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకుశంకర్ మాదిగ ఎమ్మార్పీఎస్ పరకాల పట్టణ అధ్యక్షుడు బొచ్చు ప్రశాంత్ మాదిగలు పాల్గొన్నారు.

# అమిత్ షాను వెంటనే కేంద్ర మంత్రి వర్గం నుంచి సస్పెండ్ చేయాలి

**-అంబేద్కర్ ను అవమానించిన బీజేపీ పార్టీ వెంటనే దేశప్రజలకు క్షమాపణ చెప్పాలి**

**-కాంగ్రెస్ ఎస్సీ విభాగం హనుమకొండ జిల్లా అధ్యక్షులు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ**

హనుమకొండ,19డిసెంబర్,తరంగాలు: భారత దేశ పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ను అవమానకరంగా మాట్లాడిన కేంద్ర మంత్రి అమిత్ షా ను వెంటనే కేంద్ర మంత్రిమండలి నుంచి భర్తరఫ్ చేయాలని హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్యే శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రె పార్టీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన చేపట్టారు. గురువారం హనుమకొండలోని అంబేద్కర్ సెంటర్ లో అంబేద్కర్ విగ్రహానికి పులమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం అమిత్ షా దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు భారీ ర్యాలీగా సుబేదారి పోలీస్ స్టేషన్ వరకు పాదయాత్రగా వెళ్లి అమిత్ షా మీద చట్టపైరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు.డాక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ రాజ్యాంగ పదవి ద్వారా ఎంపీ,కేంద్ర మంత్రి అయిన అమిత్ షా మతిస్థిమితం కోల్పోయి ప్రపంచ మేధావి అయిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను కించపరిచినందుకు,కుల మతాలను రెచ్చగొట్టేట్టు మాట్లాడినందుకు ఆయనను పదవి నుండి భర్తరఫ్ చేసి భవిష్యత్తులో ఎంపీగా పోటీ చేయకుండా అనర్హత వేటువేయాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ ను అవమానపరిచినందుకు బిజెపి పార్టీ అధ్యక్షులు,అమిత్ షా దేశ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని లేకుంటే దేశంలోని కాంగ్రెస్ కార్యకర్తలు,పేద వర్గాల బిడ్డలమైన మేము ఏ గల్లి లో కూడా మిమ్మల్ని తిరగనియ్యబోమని హెచ్చరించారు. అనంతరం జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర ఎస్సీ వర్గీకరణ చైర్మన్ షమి మక్తర్ కు ఎస్సీ కులాలన్నింటికీ న్యాయం జరిగేలా సుప్రీంకోర్టు ఆదేశాలను అనుసరిస్తూ ఎస్సీ వర్గీకరణ పారదర్శకంగా,ఆలస్యం కాకుండా చేయాలని, కొందరు ఉద్యోగస్తులు ప్రజాప్రతినిధులు వర్గీకరణకు వ్యతిరేకంగా జనాభా నిష్పత్తిని మార్చే ప్రక్రియ చేస్తున్నారని,వారిని కట్టడి చేసి అందరికీ న్యాయం జరిగేలా చూడాలని వినతిపత్రం అందించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రవీందర్ యాదవ్, మైనార్టీ విభాగం చైర్మన్ అజీజ్,డాక్టర్ సెల్ చైర్మన్ డాక్టర్ శ్రవణ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని లక్ష్మారెడ్డి,స్టేట్ యూత్ జనరల్ సెక్రెటరీ శ్వేత,బాబు, ఎస్సీ విభాగం రాష్ట్ర నాయకులు అరూరి సాంబయ్య,తాళ్లపల్లి విజయ్,భీమ వినయ్,ఎంవి రాజు,ఆనంద్ పాల్,అడ్వకేట్ మహేందర్,భాస్కర్, రమేష్,కిరణ్,నరేందర్,మహిళా నాయకురాలు తాళ్లపెల్లి మేరీ,సుధాకర్,రాజు,శ్రీనివాస్,పూర్ణ, తదితరులు పాల్గొన్నారు.

# అమిత్ షా తక్షణమే మంత్రి పదవికి రాజీనామా చేయాలి

సూర్యాపేట జిల్లా బ్యూరో (తరంగాలు) బాబాసాహెబ్ అంబేద్కర్ పై కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలు బీజేపీ అహంకారానికి నిదర్శనం అని భారత రాజ్యాంగానికి ఇది ఘోర అవమానం అని పిసిసి అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో కొత్త బస్టాండ్ దగ్గర మాజీ మంత్రి సూర్యాపేట నియోజకవర్గం ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఆదేశాల మేరకు నిరసన వ్యక్తం చేసిన కాంగ్రెస్ నాయకులు అనంతరం మాట్లాడాతూ అమిత్ షా చేసిన వ్యాఖ్యలు దళిత, గిరిజన, బీసీ, మైనారిటీ ప్రజల మనోభావాలు తీవ్రంగా దెబ్బతీసినట్లేనన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని రద్దు చేసి మనుస్మృతిని.. అమలు చేసేందుకు సంఘ్ పరివార్ కుట్రలో భాగమే ఇదంతా.. మనుస్మృతిని బీజేపీ విశ్వసిస్తుంది కాబట్టే అనుక్షణం రాజ్యాంగంపై దాడి చేస్తోందన్నరు.బీజేపీ రాజ్యాంగ నిర్మాతను ప్రతి సారి హేళన చేస్తోందన్నారు. మన రాజ్యాంగం మీద, మన జాతీయ జెండా మీద బీజేపీకి గౌరవం లేదని మరోసారి నిరూపితం



అయ్యిందన్నారు. అంబేద్కర్ ను అవమానించినందుకు అమిత్ షా వెంటనే క్షమాపణలు చెప్పాలి.. మంత్రి పదవికి తక్షణం రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు కౌన్సిలర్ బైరు శైలేందర్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చెంచల శ్రీనివాస్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కుమ్మరి కుంట్ల వేణుగోపాల్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోలగాని బాలు గౌడ్, డిసిసి కార్యదర్శి రుద్రంగి రవి, నాగుల వాసు, కౌన్సిలర్లు గండూరి రమేష్, సిరివెళ్ల శబరి, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తంగెళ్ల కర్ణాకర్ రెడ్డి, జిల్లా సేవాదళ్ ఛీఫ్ ఆలేటి మాణిక్యం, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు రావుల రాంబాబు, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు పిడమర్తి రాజు, డి ఆర్, చెరుకు మణికంఠ, జావేద్ బేగ్, చెంచాల నిఖిల్ నాయుడు, సైదిరెడ్డి, అరుణ్, ఉపేందర్, అహ్మద్, పాపయ్య, గౌస్, స్టాలిన్, మహేష్, వెంకన్న, వినయ్, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

# సిఎం రేవంత్ రెడ్డి ఓరుగల్లు గడ్డమీద ఇచ్చిన వాగ్దానం ఏమైంది ?

**-ఇంకా చాయ్ తాగలే సీఎం.. ?**

**-మీరు హామీ నెరవేర్చుతారని చూస్తున్నారు..**

**-అధికారంలోకి వచ్చాక మాట మార్చొద్దు..**

**-సమగ్ర శిక్ష ఉద్యోగుల దీక్షకు సంఘీభావం తెలిపిన బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్**

హన్మకొండ,19డిసెంబర్,తరంగాలు: హన్మకొండలో సమగ్ర శిక్ష ఉద్యోగులందరిని విద్యాశాఖలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ ప్రభుత్వాన్ని కోరారు.ఈ సందర్భంగా వారు ఏకశిలా పార్కు వద్ద ధర్నా చేస్తున్న శిబిరానికి వెళ్లి వారికి సంఘీభావం తెలిపారు.అనంతరం మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులందరిని విధ్యాశాఖలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలని,ఉద్యోగ భద్రత తో కూడిన పే స్కేల్ ఇవ్వాలని,ప్రతి ఉద్యోగికి జీవిత భీమా 10 లక్షలు,ఆరోగ్య భీమా 10 లక్షల సౌకర్యం కల్పించాలని కోరారు.ఎస్ఎస్ఏ ఉద్యోగులకు పదవి విరమణ చేస్తున్న వారికి,చేసిన వారికి బెనిఫిట్స్ కింద 25 లక్షలు ఇవ్వాలి.ప్రభుత్వ,విద్యాశాఖ నియమకాలలో వెయిటేజ్ కల్పించాలి.సమగ్ర శిక్ష ఉద్యోగులందరికి రీ-ఎంగేజ్ విధానాన్ని తీసివేయాలని ప్రభుత్వాన్ని కోరారు.గత కాలంలో వరంగల్లో సమ్మె చేసిన క్రమంలో పీసీసీ అధ్యక్షుడుగా ఉన్నప్పుడు రేవంత్ రెడ్డి





సమ్మెకు మద్దతు పలికి,మీ సమస్య నెరవేర్చడంలో నేను చాయ్ తాగేంత సమయము పట్టదని అన్నారని గుర్తుకు చేశారు.గత సంవత్సరం నుండి విద్యశాఖ మంత్రిని నియమించకుండా వారి వద్దనే ఆ శాఖను పెట్టుకొని ప్రభుత్వ విద్యా వ్యవస్థను చిన్నాభిన్నం చేస్తున్నారు.విద్యాశాఖ పై ఎలాంటి చిత్తశుద్ధి లేదు. స్వయంగా వారే వచ్చి వాగ్దానం చేసి మర్చిపోతే ఈ సీఎం వుండి ఎందుకు లేక ఎందుకు అని ప్రశ్నించారు.వెంటనే వీరి డిమాండ్లను నెరవేర్చాలని, లేనియెడల బిజెపి పెద్ద ఎత్తున ధర్నాలు,రాస్తారోకో లు చేస్తామని బీజేపీ తరుపున వీరికి సంఘీభావం తెలిపారు.

# సమస్యల పరిష్కరించాలంటే అరెస్టులు చేస్తారా?

**జీఎంపీస్ ఐనవోలు మండలం అధ్యక్షులు పిడుగు దయాకర్**



ఐనవోలు,19డిసెంబర్, తరంగాలు: గొర్ల కాపర్ల సమస్యలు పరిష్కరించాలంటే రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేసేందుకు బయలుదేరిన గొర్ల కాపరులను అరెస్టు నిర్బంధించడాన్ని గొర్రెలు మేకల పెంపకంధారుల సంఘం అయినవోలు అధ్యక్ష పిడుగు దయాకర్ మండిపడ్డారు.గురువారం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు గొర్ల కాపరులకు రెండు లక్షల నగదు బదిలీ చేస్తామని ఇచ్చిన హామీలను అమలు చెయ్యాలని డిమాండ్ చేస్తు చలో హైదరాబాద్ ఇందిరా పార్క్ ముందు జరుగు ధర్నా సందర్భంగా బయలుదేరిన గొర్ల మేకల పెంపకం దారుల సంఘం మండల అధ్యక్ష పిడుగు దయాకర్ గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు.మండల ప్రధాన కార్యదర్శి నల్లబెట్ట చిన్న రాజు,పిడుగు యాకయ్య,కావాటి బద్వేల్,కోల సంపత్ అరెస్టు చేయడం విడ్డూరంగా ఉందని ఆయన అన్నారు. సమస్యలు పరిష్కరించకపోతే గత ప్రభుత్వానికి పట్టిన గతే పడుతుందని హెచ్చరించారు.

# బలగం మొగిలయ్య ఇక లేరు

**టాలీవుడ్ ఇండస్ట్రీలో విషాదం**



నర్సంపేట ,19డిసెంబర్,తరంగాలు: తెలుగు చిత్ర పరిశ్రమలో విషాదం నెలకొంది.నర్సంపేట నియోజకవర్గం దుగ్గొండి మండల కేంద్రానికి చెందిన జానపద కళాకారుడు,బలగం సినిమాలో నటించిన మొగిలయ్య స్వర్గస్తులయ్యారు. ఏడాది కాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితోపాటు గుండెకు సంబందించిన వ్యాధితో బాధపడుతున్న ఆయన ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం కన్నుమూశారు.కాగా జబర్దస్త్ ఫేమ్,డైరెక్టర్ వేణు దర్శకత్వంలో వచ్చిన బ్లాక్ బస్టర్ చిత్రం బలగం. తెలంగాణ నేపథ్యంలో వచ్చిన ఈ చిత్రం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. మొగిలయ్య దంపతులు సినిమా క్లైమాక్స్ లో పాడిన తోడుగా మాతో ఉండి నీడగా మాతో నడిచి అనే పాటతో మొగిలయ్య పాపులర్ అయ్యారు.ఆయన మృతిపట్ల ఇండస్ట్రీకి చెందిన పలువురు సంతాపం తెలిపారు.

# బాధిత కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ



కేసముద్రం,డిసెంబర్ 19, (తరంగాలు) కేసముద్రం మండలం బేరువాడ గ్రామానికి చెందిన కంకల వీరస్వామి తల్లి కంకల మల్లమ్మ ఇటీవలే మృతిచెందగా వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు.ఈ సందర్భంగా వారికి మనోధైర్యం కల్పించి అండగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి,కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు,మాజీ పిఎసిఎస్ చైర్మన్ బండారు వెంకన్న, పీసీసీ సభ్యులు దశ్రు నాయక్,వేముల శ్రీనివాస్ రెడ్డి,గ్రామ కమిటీ అధ్యక్షుడు కొమరయ్య, మాజీ ఎంపిటిసి కుమారస్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కేసముద్రం కేజీబీవీ నూతన స్పెషల్ ఆఫీసర్ గా సోమలక్ష్మి



కేసముద్రం, డిసెంబర్ 19, (తరంగాలు) కేసముద్రం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం నూతన స్పెషల్ ఆఫీసర్ గా జే.సోమలక్ష్మి నియమితులయ్యారు. గతంలో ఇక్కడ స్పెషల్ ఆఫీసర్ గా పనిచేసిన నీలిమ బదిలీపై బయ్యారం కేజీబీవీకి వెళ్ళగా ఆమె స్థానంలో సోమలక్ష్మిని నియమించారు. ఈ మేరకు గురువారం నూతన స్పెషల్ ఆఫీసర్ సోమలక్ష్మి బాధ్యతలు స్వీకరించారు. నూతన ఎస్ఓకు కేజీబీవీ ఉపాధ్యాయులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

## మహనీయుల విగ్రహాలను పట్టించుకోరా?

**-ఆదరణ కరువై రోడ్డు పక్కన ఉన్న మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహం**



**వర్ధన్నపేట,19డిసెంబర్,తరంగాలు:** మహనీయుల విగ్రహాలు ఆదరణ లేకుండా రోడ్డు పక్కన,పాత ఆర్ అండ్ బి గెస్ట్ హౌజ్ లోని ఓ గదిలో ఉంచడంతో వాటిని పట్టించుకునే వారు లేక దెబ్బతింటున్నాయి. భారత దేశానికి స్వాతంత్ర్యం తెచ్చేందుకు అహర్నిశలు పోరాడిన జాతి పితా మహాత్మా గాంధీ, భారత దేశ మొట్ట మొదటి ప్రధాని చాచా జవహర్ లాల్ నెహ్రూ,మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహాలను ఏర్పాటు చేయడం పై ఇక్కడి ప్రజాప్రతినిధులు,నాయకులు ఆలోచించాలని స్థానికులు కోరుతున్నారు. వరంగల్-ఖమ్మం జాతీయ రహదారిపై వర్ధన్నపేట పట్టణ పరిధిలో అంబేడ్కర్ సెంటర్ లో భారత దేశ మొట్ట మొదటి ప్రధాని చాచా జవహర్ లాల్ నెహ్రూ,జాతి పితా మహాత్మా గాంధీ, కొత్త బస్టాండ్ సమీపంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వంటి జాతీయ స్థాయి మహనేతల విగ్రహాలను గతంలో ఏర్పాటు చేశారు.అయితే ఇటీవల రోడ్డును జాతీయ రహదారిగా విస్తరించే క్రమంలో నిబంధనల ప్రకారం విగ్రహాలను తొలగించారు.ఈ సమయంలో స్థానిక ప్రజాప్రతినిధులు,అధికారులు ఈ విగ్రహాలను త్వరలోనే అనువైన స్థలంలో ఏర్పాటు చేస్తామని వాటి గౌరవానికి ఎటువంటి ఇబ్బంది లేకుండా చూస్తామని పేర్కొన్నారు.తాత్కాలింగా పట్టణంలోని బస్టాండ్ సమీపంలో రోడ్డు పక్కన రాజీవ్ గాంధీ విగ్రహం,పాత ఆర్ అండ్ బి గెస్ట్ లోని ఓ గదిలో మహాత్మా గాంధీ విగ్రహం,ట్రాక్టర్ ఢీకొని నెహ్రూ విగ్రహం విరిగిపోగా ఇదే ఆర్ అండ్ బి గెస్ట్ లోని ఓ గదిలోనే వాటిని ఉంచారు.అయితే రెండు సంవత్సరాలు దాటుతున్నా తిరిగి ఏర్పాటు చేయాలనే ఆలోచన అటు అధికారులకు,ఇటు ప్రజాప్రతినిధులకు రాకపోవడంపై పలువురు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.ఆయా నాయకుల జయంతి,వర్ధంతి సందర్భంగా విగ్రహాల వద్దకు వచ్చి పూలమాల వేసే పరిస్థితి లేక అంబేద్కర్ సెంటర్ లో మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి వెళ్తున్నారే తప్పా వాటి గురించి పట్టించుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి.

## బియ్యం వ్యాపారి అరెస్ట్



**అడవి దేవులపల్లి,19డిసెంబర్,తరంగాలు:** అడవి దేవులపల్లిలో బియ్యం వ్యాపారి అరెస్ట్ అయ్యారు.అడవి దేవులపల్లి ఎస్సై శేఖర్ తెలిపిన వివరాలు ఇలావున్నాయి.త్రిపురారం మండలం సీత్య తండాకు చెందిన ధనావత్ జైపాల్ అనే వ్యక్తి సుమారు 6 క్వింటాల్ల ప్రజా పంపిణి బియ్యాన్ని బుధవారం మాటూర్ గ్రామం నుండి తన టీఎస్05యుఎఫ్3883 నెంబర్ గల ఆటోలో దాచేపల్లికి తరలిస్తుండగా నమ్మదగిన సమాచారం మేరకు ఉల్సాయిపాలెం గ్రామశివారున పోలీసులకు పట్టుబడ్డాడు.అక్రమంగా ప్రజా పంపిణీ బియ్యం రవాణా చేస్తున్న సదరు వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.ఈ కేసులో సదరు నేరస్తుడిని గురువారం కోర్ట్ వారి ముందు హాజరుపరిచి రిమాండ్ కు తరలించినట్లు అడవి దేవులపల్లి ఎస్సై శేఖర్ తెలిపారు.

## ప్రభుత్వం గ్రామీణ క్రీడారంగ అభివృద్ధికి కృషి

**-కేసముద్రం ఎంపీడీవో జే.క్రాంతి**



**కేసముద్రం, డిసెంబర్ 19, (తరంగాలు)** రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలలో దాగివున్న క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలికి తీయడానికి సీఎం కప్ పోటీలను నిర్వహించడం జరుగుతుందని, దానిని క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.గురువారం స్థానిక జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాల యందు డివైస్ ఓ మహబూబాబాద్ ఆదేశాల మేరకు సీఎం కప్ - 2024 మహబూబాబాద్ జిల్లా స్థాయి హాకీ ఎంపిక పోటీలను నిర్వహించడం జరిగింది.ఫిజికల్ డైరెక్టర్,హాకీ ఇంచార్జ్ కొమ్ము రాజేందర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మాట్లాడుతూ రాష్ట్రంలో క్రీడా యూనివర్సిటీ యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ లాంటి సంస్థలను నెలకొల్పుతోందని కావున క్రీడాకారులు ఈ సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని ఉత్తమ క్రీడాకారులుగా ఎదగాలని కోరారు.వ్యాయామ ఉపాధ్యాయులు రాజేందర్ మాట్లాడుతూ ఈ ఎంపిక పోటీలలో జిల్లా వ్యాప్తంగా దాదాపు 60 మంది క్రీడాకారులు పాల్గొన్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం బందెల రాజు, పీఈటి సుంకర రవి, పాఠశాల ఉపాధ్యాయులు గంగుల శ్రీనివాస్ ,నరసింహారెడ్డి, సత్యనారాయణ,కుమారస్వామి, శ్రీనివాస్, హాకీ కోచ్ ప్రవీణ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు అందుబాటులో ఉండాలి




**-మెరుగైన వైద్య సేవలు అందించి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలి**

**-ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**

**-ఆసుపత్రిని సందర్శించిన కాంగ్రెస్ నాయకులు**







**వర్ధన్నపేట,19డిసెంబర్,తరంగాలు:** ప్రభుత్వ ఆసుపత్రికి వైద్య పరీక్షల నిమిత్తం వచ్చే రోగులకు అన్నివేళల వైద్యులు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట అధ్యక్షులు మైస సురేష్ కుమార్,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు పత్రి భాను ప్రసాద్ సూచించారు. గురువారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మైస సురేష్ కుమార్,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు పత్రి భాను ప్రసాద్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసి ఆసుపత్రి పరిసర ప్రాంతాలను, ఆసుపత్రిలోని పలు విభాగాల గదులను కలియ తిరిగి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో వైద్య సేవలు,వైద్యుల పని తీరు గురించి రోగులను,వారి బంధువుల ద్వారా అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వారు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రామ్మూర్తి,ఆర్ఎంఓ డాక్టర్ విజయ్ కుమార్ లతో మాట్లాడారు.ఆసుపత్రికి వైద్య సేవల నిమిత్తం అనేక మంది పలు ప్రాంతాల నుండి వస్తారని వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు.అదేవిదంగా ఇప్పటికే ఆసుపత్రిలో అత్యాధునిక వైద్య పరికరాలు, కావలసినంత మంది వైద్యులు,సిబ్బంది అందుబాటులో ఉన్నందున ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా పూర్తి స్థాయిలో మెరుగైన వైద్య సేవలు అందించి ప్రజల మన్ననలు పొందాలని తెలిపారు.ఆసుపత్రికి వచ్చే రోగులకు వారికూడా వచ్చే వారి పట్ల బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు.ఆసుపత్రి అభివృద్ధికి ఎమ్మెల్యే నాగరాజు ఎన్ని నిధులు తేవడానికైనా సిద్ధంగా ఉన్నారని అందుకు అనుగుణంగా వైద్యులు ఆసుపత్రి అభివృద్ధికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తూల్ల రవి,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మల్లెపాక సమ్మయ్య, సూరారపు నిరంజన్, మహిళా నాయకురాలు పాక సుజాత,ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## హరీష్ రావు..మీ మామ,బావమరిదిలకు డ్రంకెన్ టెస్టులు చేయాలి

**-అసెంబ్లీలో ఎమ్మెల్యేలకు డ్రంకెన్ టెస్టులు చేయాలని హరీష్ రావు అనడం హాస్యాస్పదం**

**-రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి**



**హనుమకొండ,19డిసెంబర్,తరంగాలు:** అసెంబ్లీకి వచ్చే ఎమ్మెల్యేలు తాగి వస్తున్నారు వాళ్ళకి డ్రంకెన్ టెస్టులు చేయాలని హరీష్ రావు అనడం హాస్యాస్పదంగా ఉందని రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి అన్నారు. గురువారం హన్మకొండలో ఏర్పాటు చేసిన సమావేశంలో రాఘవరెడ్డి మాట్లాడుతూ డ్రంకెన్ టెస్టుల విషయానికి వస్తే మొదట తాగుబోతులకు బ్రాండ్ అంబాసిడర్ గా ఉన్న మీ మామ కేసీఆర్,మీ బావమరిది కేటీఆర్ తోపాటు మీకు చేయాలని అన్నారు.హరీష్ రావు అసెంబ్లీలో మీ ఆందోళన, బాధ చూస్తుంటే మాకు ఒక్కటి మాత్రం అర్థం అయింది సభాపతి స్థానంలో దళిత బిడ్డ గడ్డం ప్రసాద్ కుమార్ కూర్చోవడం మీరు మీ బామ్మర్ది కేటీఆర్ జీర్ణించుకోవడం లేదని,కేసీఆర్ అసెంబ్లీకి రాకపోవడానికి కారణం కూడా ఇదేనని అన్నారు. అసలు బుధవారం అసెంబ్లీలో మీరు మా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను డిప్యూటీ స్పీకర్ గా సంభోదించారు ఇక్కడే తెలుస్తుంది కదా ఎవరికి టెస్టులు చేయాలనేది అన్నారు.అసెంబ్లీ సందర్భంగా ఈ బీఆర్ఎస్ నాయకులు రోజుకొక అవతారంలో వస్తున్నారు మీరు చేస్తున్న నాటకాలను ప్రజలు ఎవరు నమ్మరని విమర్శించారు.ఎ బీఆర్ఎస్ నేతలు అసెంబ్లీకి చేతులకు బేడీలు వేసుకొని వచ్చారు కానీ దొరలు హరీష్ రావు మాత్రం బేడీలు వేసుకోలేదని ఇది మీ దొర పోకడలకు నిదర్శనమని దుయ్యబట్టారు హరీష్,కేటీఆర్ ముఖ్య ఉద్దేశం ప్రభుత్వం చేస్తున్న మంచిని పక్క దారి పట్టించడం తప్ప ఇంకోటి కాదన్నారు.ఓవర్సిస్ విద్యార్థుల స్కీంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కమిషన్ తీసుకుంటున్నారని అసెంబ్లీలో మాట్లాడుతున్న హరీష్ రావు పచ్చ కామర్ల వాడికి లోకం అంత పచ్చగా కనపడుతది అన్నట్టుగానే ఉందని వ్యాఖ్యలు చేశారు.ముందుగా మీరు మీ మామను, బావమరిదిని కాళేశ్వరంలో మిషన్ భగీరథ,దళిత బంధు,ఈ కార్ రేసింగ్ ఈ పథకాలలో మీరు లక్షల కోట్లు సంపాదించింది వాస్తవమా కాదా అని ప్రశ్నించారు.ఈ పథకాలలో జరిగిన అవినీతి మీద బహిరంగ విచారణకు మీ బావ బావమర్దులు బిల్లా రంగాలు సిద్ధమా అని సవాల్ విసిరారు.

## సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన జల్లి గ్రామ రైతులు



**తరంగాలు, డిసెంబర్ 19,చెన్నారావుపేట:** మండల పరిధిలోని జల్లి గ్రామ రైతులు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.గత 20 సంవత్సరాల నుండి సాగు చేస్తున్న భూమి గత ప్రభుత్వం ధరణి తీసుకువచ్చి పట్టకాలంలో లేకుండా చేసి ప్రభుత్వం నుండి వచ్చే రైతు బంధు,సబ్సిడీ మరియు రైతు రుణమాఫీ రానివ్వకుండా చేశారు.ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ధరణిని బంగాళాఖాతంలో తొక్కి కొత్తగా భూమాత అనీ తీసుకువచ్చి కాస్తులో ఉన్న రైతులకు పట్టా ఇస్తామని చెప్పినందుకు దాదాపుగా 450 ఎకరాల రైతులు జల్లి ఎల్లయ్య గూడెం కాలనీ, అమీనాబాద్ శివారు,తిమ్మరంపాడు శివారు రైతులు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో జల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు బాదావత్ బాలు, ఎండి రఫీ, బిట్ల శ్రీనివాస్, పింగిలి రజక రెడ్డి, చిలుపురి వీరస్వామి, గంధం బాలరాజు, రాధారపు యకాంబరం, అంబాల శ్రీనివాస్, జరుపుల ప్రవీణ్, జరుపుల శ్రీను, పులి చేరి నరేష్, ఎండి సుభాన్, ఎండి రజాక్, మెండే భద్రయ్య, ఏడాకుల మల్లయ్య, రాధారపు ఐలయ్య, భూక్య రవి, అంబాల రంజిత్, మెండే విజేందర్, బిక్కు, జరుపుల కిషన్, భూక్య రాజేందర్, కొర్ర కిషన్, బోడ కిషన్, కొర్ర మోహన్, తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు
RNI . TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper

# ఆత్మ విశ్వాసం,క్రమశిక్షణతోనే లక్ష్య సాధన సులభం అదే శ్రీ చైతన్య స్ఫూర్తి







-శ్రీ చైతన్య ఇంటర్ విద్యార్థుల వ్యక్తిత్వ,విద్యా, వికాస కార్యక్రమంలో జే.డి.లక్ష్మీ నారాయణ, శ్రీచైతన్య చైర్మన్ శ్రీధర్ ల ప్రేరణా ప్రసంగం



**ఖమ్మం ,19డిసెంబర్,తరంగాలు :**
శ్రీ చైతన్య ఇంటర్మీడియట్ విద్యార్థుల రెండురోజుల వ్యక్తిత్వ వికాస కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు 4000 మంది విద్యార్థులతో జరిగిన కార్యక్రమం శ్రీ చైతన్య ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ అండ్ రీసెర్చ్ ప్రాంగణంలో వేడుకగా జరిగింది.విద్యా సంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ అధ్యక్షతన ప్రారంభమైన ఈ రెండు రోజుల కార్యక్రమంలో ప్రఖ్యాత వక్త,వ్యక్తిత్వ వికాస నిపుణులు,సిబిఐ మాజీ జాయింట్ డైరెక్టర్ వి.వి. లక్ష్మీనారాయణ (జే.డి. లక్ష్మీనారాయణ),ముఖ్య అతిది గానూ, శ్రీచైతన్య విద్యా సంస్థల డైరెక్టర్స్ మల్లెంపాటి శ్రీవిద్య, డి.జి.ఎం. చేతన్ మాధుర్,ఎగ్జిక్యూటివ్ డీన్ శ్రీ వర్మ,ఎ.జి.ఎం.లు సి.హెచ్. బ్రహ్మం,జి.గోపాలకృష్ణ, జి. ప్రకాష్,జోనల్ ప్రిన్సిపాల్ ఎం.రత్నాకర్ రావు, యస్.సి.ఐ.టి. ప్రిన్సిపాల్ వై.మురళి కృష్ణ,డీన్ డాక్టర్ సుదర్శన్ విశిష్ట అతిధులుగా,కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపక,అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.సభకు అధ్యక్షతను వహించిన మల్లెంపాటి శ్రీధర్ మాట్లాడుతూ పోటీ పరీక్షలలో ఎదురయ్యే ఒత్తిడిని తొలగించి విద్యార్థులలో మానసిక ఉత్సాహంతోపాటు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడానికి ఈ రెండు రోజుల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు.చేసే ప్రతి పనిని ఆత్మవిశ్వాసంతో,ఇష్టంతో చేస్తే సాధారణ విద్యార్థులు సైతం అసాధారణ లక్ష్యాలను సాధించగలరని,దీనికి శ్రీ చైతన్య విద్యా సంస్థలే ఒక ఉదాహారణ అని పలికారు.పట్టుదల, నమ్మకం, క్రమశిక్షణ నిరంతర సాధన ఉంటే ప్రతిభా పాటవాలు కలిగిన విద్యార్థుల కంటే,సాధారణ విద్యార్థులే ఎక్కువ విజయాలను సాధించగలరని అన్నారు.ఈ సందర్భంగా శ్రీ చైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య మాట్లాడుతూ ఈ ఫెస్ట్ -2024 ను నిర్వహించడం ద్వారా చదువుతోపాటు విద్యార్థులకు సామాజిక భాద్యతలను గుర్తు చేసేందుకు ప్రముఖ వక్త వ్యక్తిత్వ వికాస ఉపన్యాసకులు తమ వృత్తి పేరునే ఇంటి పేరుగా మారిపోయిన మాజీ జే.డి. లక్ష్మీ నారాయణ తమ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడేందుకు వచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. బుధవారం బాలికల కోసం ప్రముఖ మోటివేటర్ శ్రీరాం జలదుర్గంతోనూ నిర్వహించడం జరిగింది అని చెప్పారు.ముఖ్య అతిధిగా విచ్చేసిన జే.డి. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ దేశాభివృద్ధిలో విద్యార్థుల పాత్ర కీలకమని, ప్రతి విద్యార్థిలో ఒక విశిష్టమైన సామర్థ్యం ఉంటుందని అది సందర్భానుసారంగా ప్రదర్శించినప్పుడు వారి తల్లిదండ్రులకు, గురువులకు,సమాజానికి,దేశానికి ప్రత్యేక గుర్తింపు వస్తుందని అన్నారు.ఏకాగ్రత అనేది ఈ దశలో చాలా అవసరమని,ఏకాగ్రతను సరైన మార్గంలో ఉంచుకోవడం ద్వారా అసాధారణ ఫలితాలను సాధించవచ్చు అని తెలిపారు.రాబోయే పబ్లిక్ మరియు పోటీ పరీక్షలలో అత్యుత్తమ ఫలితాలు సాధించాలి అంటే ఏకాగ్రతకు భంగం కలిగించే సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండాలని సూచించారు. పరీక్షలను ఒక పండుగగా భావించినపుడు వాటిని ఉత్సాహంగా,ఒత్తిడి లేకుండా ఎదుర్కోగలరని ,అత్యుత్తమ ఫలితాలు సాధించగలరని, అలా సాధించినపుడు వారి సంతకమే వారి ఆటోగ్రాఫ్ అవుతుందని అంటూ విద్యార్థులను ఉత్సాహపరిచారు. విద్యార్థులకు ఉండవలసిన లక్ష్యాలలో మొదటిది క్రమశిక్షణతో కూడిన దినచర్య,రెండవది సమాజంలో ప్రత్యేకంగా ఉండాలనే పట్టుదల ముఖ్యమని అన్నారు. ఐన్ స్టిన్,స్వామీ వివేకానంద,అబ్దుల్ కలాం,మోక్షగుండం విశ్వేశ్వరయ్య,మహేంద్రసింగ్ ధోని వంటి వారి జీవితాలను ఉదాహరణలుగా ఇచ్చిన ఉపన్యాసం, విద్యార్థుల ప్రశ్నలకు వారు ఇచ్చిన సమాధానాలు విద్యార్థులను ఎంతగానో ఉత్తేజపరిచాయి. తదనంతరం విద్యాసంస్థల యాజమాన్యం జే.డి. లక్ష్మీనారాయణను శాలువ, జ్ఞాపికతొ సత్కరించారు.

## ఝాన్సీరెడ్డిని కలిసిన ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షులు ముద్రబోయిన







**రాయపర్తి,19డిసెంబర్,తరంగాలు:**
పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డిని ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షులు ముద్రబోయిన వెంకటేశ్వర్లు మర్యాద పూర్వకంగా కలిశారు. మండలంలోని తిర్మాలాయపల్లి గ్రామానికి చెందిన ముద్రబోయిన వెంకటేశ్వర్లు ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డిని తొర్రూరు లోని ఆమె స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిశారు.రాయపర్తి మండలం తిరుమలాయపల్లి గ్రామానికి చెందిన ముద్రబోయిన వెంకటేశ్వర్లు ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షునిగా ఏకగ్రీవ ఎన్నికైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యక్షులుగా షాపురం సాయిలు, మండల ముదిరాజ్ సంఘం యూత్ అధ్యక్షులుగా నరసింహుల రమేష్,ఉపాధ్యక్షులు అబ్బర బోయిన సారంగం,కార్యదర్శి కనుకుంట్ల లక్ష్మి నారాయణ ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా' ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడుకి, కార్యవర్గానికి హార్ధిక శుభాకాంక్షలు తెలిపారు. ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ హమ్య నాయక్,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి,దేవస్థాన చైర్మన్ కృష్ణమాచార్యులు,ఏఎంసి వైస్ చైర్మన్ సరికొండ కృష్ణా రెడ్డి,మండల ముఖ్య నాయకులు,ప్రముఖులు మండలంలోని వివిధ గ్రామాల ముదిరాజ్ సంఘం సభ్యులు నాయకులు పాల్గొన్నారు.

## తన పై దాడి చేసిన వాళ్ళ పై జాతీయ మహిళా కమిషన్ లో పిర్యాదు.

-నాకు న్యాయం జరిగేంతవరకు పోరాటంచేస్తూనే ఉంటానంటున్న చెరుకుపల్లి నాగమణి.




**పాలేరు ఆర్సీ19డిసెంబర్ (తరంగాలు )**
తిరుమలాయపాలెం మండలం ఎదుళ్ల చెరువు గ్రామానికి చెందిన చెరుకుపల్లి నాగమణి తండ్రి యడ్ల.. యేసు.తనని అన్యాయంగా దాడి కి ప్రయత్నం చేసిన వ్యక్తిల పై జాతీయ మహిళా కమిషన్ ను ఆశ్రయించింది.వివరాల్లోకి వెళితే....తన తండ్రికి వారసత్వంగా రావాల్సిన భూమికి కొత్త పట్టాదార్ పాసుబుక్కు. కొరకు స్థానిక తహసీల్దార్ కి దరఖాస్తు పెట్టుకొన్నది. తన తండ్రి వృద్ధాప్యంలో ఉండడం వలన అతను తహసీల్దార్ కార్యాలయనికి రాలేక నాగమణి తిరుగుతూ ఉన్నది.. తిరుమలాయపాలెం తాహసీల్దార్ స్పందించి మండల సర్వేయర్ ను రెవెన్యూ ఇన్స్పెక్టర్ ని రిపోర్ట్ కి ఆదేశించారు సర్వేయర్ భూమి మీదకి వెళ్లగా ఐత నరేష్, ఐత వెంకన్న,. ఐత రాజేష్, ఐత మహేష్, చిర్ర నవీన్ ,అను వారు తనను మానసికం గా వేదిస్తున్నారు అని నా భూమి మీదకి వచ్చి చంపేస్తా%శీ% అని బెదిరింపులకు గురిచేస్తున్నారని జాతీయ మహిళా కమిషన్ ను , జాతీయ ఎస్సీ కమిషన్ను ఆశ్రయించింది.. అసలు ఎం జరిగింది? ఎదుళ్ల చెరువు గ్రామంలో 5/53 లో అప్పటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిరుపేద ప్రజలకి అసైన్మెంట్ పట్టా ఇచ్చింది.. ఇందులో ఐత మల్లయ్య కి 0.20 కుంటలుభూమి , ఐత కొమరయ్య కి ఒక ఎకరం భూమి, ఎడ్ల యేసు కి ఒక ఎకరం భూమికి అసైన్మెంట్ ఇచ్చింది.. అట్టి భూమి మొత్తం గుట్టలు గా ఉంటాయి పక్క భూమి వాళ్ళు ఎడ్ల యేసు కి ఐదుగురు కూతుళ్లు కావడం తో కట్నం కింద ఆ భూమిని సమాన వాటాలు గా పంచుకోవాలని యేసు కూతుర్లు నిర్ణయించుకున్నారు.. ఎడ్ల యేసు కి పాత పాసుబుక్ ఉంది ప్రస్తుతం కొత్త పాసుబుక్ కోసం దరఖాస్తు చేసుకొని భూమి కొలతలకి రెవెన్యూ అధికారులు కొలుస్తుండగా పై వ్యక్తులు వచ్చి యేసు కూతురైన నాగమణి పై దాడికి ప్రయత్నించారు. బండ బూతులతో తిడుతూ ఈ భూమి మాది ఈ భూమి జోలికి వస్తే చంపుతాం అని బెదిరించారు.. ఇదంతా రెవెన్యూ అధికారుల ముందే జరిగింది.. తిరుమలాయపాలెం పోలీస్ స్టేషన్ లో కేసు పెట్టినా కూడా న్యాయం జరగకపోవడం తో జాతీయ మహిళా కమిషన్ ను ఆశ్రయించింది. కాగా మాకు న్యాయం చేకూర్చాలని , మాభూమికి అడ్డువొచ్చే వారిపై చట్టరిత్య తగుచర్య తీసుకొని మాకు న్యాయం చేకూర్చాలని ప్రభుత్వ అధికారులను వేడుకుంటున్నాము.

## పంచాయతీ ఎన్నికల్లో బిజెపి కాంగ్రెస్ ను ఓడించండి

-ప్రజాశాంతి పార్టీ తో గెలిచిన సర్పంచ్ లకు భారీగా నిధులు
-వంద రోజుల్లో గ్రామ అభివృద్ధి
-ముగ్గురు మంత్రులు ఉన్న ఖమ్మం జిల్లాలో అభివృద్ధి శూన్యం
-ప్రజాశాంతి పార్టీ బలోపేతం కోసం రాష్ట్రవ్యాప్త క్యాంపియన్లు
-విలేకరుల సమావేశంలో డాక్టర్ కే ఏ పాల్



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
త్వరలో జరగనున్న పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ బిజెపి పార్టీలను ఓడించాలని, ప్రజాశాంతి పార్టీ ద్వారా గెలిచిన సర్పంచ్ లకు భారీగా నిధులు కేటాయిస్తూ వంద రోజుల్లో ఆ గ్రామాలను సమగ్ర అభివృద్ధి చేసి చూపిస్తామని ప్రజాశాంతి పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ కె ఏ పాల్ అన్నారు.ఖమ్మం ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. , ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయలేక బిజెపి, కాంగ్రెస్ పార్టీలు దేశ ప్రజలను మోసం చేస్తున్నాయని విమర్శించారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి పాలన అభివృద్ధికి దూరంగా కొనసాగుతు ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని, అవినీతి పాలన చేసిన బిఆర్ఎస్ పార్టీని ప్రజలు ఇంటికి సాగనంపారని ఆరోపించారు.ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా కూడా భద్రాచలం నుంచి ఖమ్మం దాకా రోడ్లు అధ్వానంగా ఉన్నాయని, ఎక్కడ చూసినా అభివృద్ధి ఆనవాళ్లు కనిపించలేదని, దోచుకోవటం దాచుకోవటమే వారికి పనిగా మారిందని దుయ్యబట్టారు. ప్రజలపై చిత్తశుద్ధి లేని కాంగ్రెస్, బీజేపీ, బిఆర్ఎస్ పార్టీలను వచ్చే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఓడించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మిగులు బడ్జెట్ గా ఉన్నా రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా తయారు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజాశాంతి పార్టీ ద్వారా గెలిచే గ్రామ సర్పంచ్ కి పెద్ద ఎత్తున నిధులు కేటాయించి ఇచ్చిన మాట ప్రకారం 100 రోజుల్లో సమగ్ర అభివృద్ధి చేసి చూపిస్తామని అందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రజాశాంతి పార్టీ బలోపేతం కోసం క్యాంప్యాన్లను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విదేశాల నుంచి డబ్బును సేకరించి గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని, తాగునీరు విద్యా ,వైద్యం, ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసే గ్రామ సర్పంచ్ అభ్యర్థులు ప్రజాశాంతి పార్టీని ఆదరించి పెద్ద ఎత్తున చేరికలు చేపట్టాలని డాక్టర్ కె ఏ పాల్ పిలుపునిచ్చారు.

## ఉమ్మడి జిల్లాల లీగల్ సెల్ ఆధ్వర్యంలో నిరసన




**హన్మకొండ ప్రతినిధి డిసెంబర్ 19 (తరంగాలు)**
కేంద్ర హెూం శాఖ మంత్రి పార్లమెంట్ లో డాక్టర్ బి ర్ అంబెద్కర్ పై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా టిపిసిసి రాష్ట్ర లీగల్ సెల్ అధ్యక్షులు పొన్నం అశోక్ గౌడ్ ఆదేశాల మేరకు హనుమకొండ,వరంగల్ లీగల్ సెల్ అధ్యక్షులు దయాన్ శ్రీనివాసన్, సామంతుల శ్రీనివాస్,రాష్ట్ర లీగల్ సెల్ వైస్ ఛైర్మన్ నిమ్మని శేఖర్ రావు ఆధ్వర్యంలో జిల్లా కోర్ట్ గేట్ ముందు నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా నిమ్మని శేఖరావు,టీపీసీసీ లీగల్ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి వేముల రమేష్ మాట్లాడుతూ కేంద్ర మంత్రి వెంటనే రాజీనామా చెయ్యాలని డిమాండ్ చేశారు.అలాగే సామంతుల శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర మంత్రి మాట్లాడిన తీరు చాలా బాధాకరమని దీనికి బాధ్యత వహిస్తూ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ఇట్టి నిరసన కార్యక్రమం లో హనుమకొండ,వరంగల్ లీగల్ సెల్ కన్వీనర్ లు సిద్ధం యుగేందర్, కె .రమేష్,కమిట్ మెంబెర్స్ ఆనంద్ మోహన్, రవీందర్,విష్ణు వర్ధన్,ముకుంద రావు,రమణ,ఇ.సురేష్,నునావత్ రమేశ్,రమణ రెడ్డి,రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ ముదాసీర్ అహ్మద్,రంజిత్ గౌడ్,మునుగాల. రవీందర్,పి.కార్తీక్,రాంమోహన్ రావు, బైరాపాక జయాకర్,లాడే. రమేష్,గునుగంటి శ్రీనివాస్, పోలుసనీ అనిల్ రేడ్డి,నాగరాజు, శ్రీనివాస్,తలకొల అశోక్,సుధాకర్, ఇజ్జగిరి సురేష్,రవి,హనుమండల రాజుకుమార్,పెండ్యాల అనిల్,అమూరుత రావు,ఆనంద్ మోహన్,శరత్ బాబు,ఇతర లీగల్ సెల్ మెంబెర్స్ పోలోగాన్నారు.


## కేంద్ర మంత్రి అమిత్ షా అనుచిత వ్యాఖ్యలకు వ్యతిరేకంగా బీఎస్పీ నిరసన ర్యాలీ






**పరకాల డిసెంబర్ 19 తరంగాలు**
హన్మకొండ జిల్లా పరకాల నియోజకవర్గ కేంద్రంలో బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర మంత్రి అమిత్ షా అనుచిత వ్యాఖ్యలకు వ్యతిరేకంగా నిరసన ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. తదనంతరం అమిత్ షా దిష్టిబొమ్మను దగ్ధం చేయడానికి ప్రయత్నించగా పోలీసులు అడ్డుకొనగా షా చిత్రపటాన్ని కాళ్లతో తొక్కి దగ్ధం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం నియోజకవర్గ అధ్యక్షుడు కాకి శరత్ చంద్ర ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి శనిగరపు రాజు హాజరై మాట్లాడుతూ రాజ్యాంగ బద్ధమైన పదవిలో ఉండి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ని పార్లమెంటు సాక్షిగా అవమానపరచడం రాజ్యాంగాన్ని అవమానపరచడమే అని భారత దేశ ప్రజలను అవమానపరచడమేనని అన్నారు. ఈ మాటల వెనుక రాజ్యాంగాన్ని రద్దు చేసే కుట్ర దాగి ఉందని అనుమానం వ్యక్తం చేశారు. దీనిపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. కేంద్రమంత్రి వెంటనే క్షమాపణ చెప్పాలని లేకపోతే బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిరసనలు వెలువెత్తుతాయని అలాగే సుప్రీంకోర్టు అమిత్ షాపై వెంటనే చట్టరీత్యా చర్యలు తీసుకొని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని శనిగరపు రాజు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పసుల వినయ్ అంబేద్కర్, నియోజకవర్గ ఇన్చార్జి కర్రె రమేష్, కార్యదర్శి విష్ణు, ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు మడికొండ ప్రశాంత్, బిఎస్ యూ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు మంద సురేష్, మచ్చ పవన్ కళ్యాణ్, స్వేరోస్ రాజేంద్రప్రసాద్, దొగ్గెల వినయ్, మచ్చ రాజేష్, పసుల బిక్షపతి, ఓనపాకల కుమార్, పెండెల చందు, పెండెల దుర్గ ప్రసాద్, చిలువేరు రాఘవ, బీఎస్పీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం పార్టీ ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు గా ఎన్నికైన మల్లెల.సంన్మంతరావ



**పాలేరు ఆర్సీ 19డిసెంబర్ (తరంగాలు).**
పాలేరు నియోజకవర్గంలో కూసుమంచి మండలంలోని అగ్రహారం గ్రామం నుంచి ఖమ్మం జిల్లా సత్తుపల్లి పట్టణ కేంద్రం లో 22వ సిపిఎం పార్టీ మహాసభలలో నూతనంగా సిపిఎం పార్టీ ఖమ్మం జిల్లా కమిటీకి ఎన్నికైన మల్లెల సన్మంత్ రావు .కి సిపిఎం పార్టీ కూసుమంచి మండల సి పి ఎం పార్టీ కమిటీ తరపున అభినందనలు...

## ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడానికి ఖాదర్ పేట కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది



**తరంగాలు న్యూస్ డిసెంబర్ 19**
చెన్నారావుపేట మండలంలోని ఖాదర్ పేట గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో భాగంగా అర్హులైన నిరుపేదలకు ఉండటానికి నివాసం,గూడు లేని ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం.ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ధ్యేయమని కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు గూడ మహేందర్ అన్నారు. ఖాదర్ పేట గ్రామంలో ప్రతి ఇంటింటికి తిరుగుతూ ప్రజా పాలనలో దరఖాస్తుల ఆధారంగా సర్వే చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు పెండ్లి ఐలయ్య,నిలుగొండసూరయ్య,చాపల మధు,పెంతల రాజు,బీసీ సెల్ మండల ఉపాధ్యక్షులు పెండ్లి రాజేందర్,పెద్ది చంద్రయ్య,చెవ్వా యాదగిరి,చెవ్వా మల్లయ్య,చెట్టి రవి,గుంటి రాజశేఖర్,కూస కుమారస్వామి,కూసరాజు,కొత్తపెల్లివెంకటేష్,కేశపాకఎల్లయ్య,యాకయ్య,ఎలీషా, కొమ్మలు మరియు గ్రామ పంచాయతీ కార్యదర్శి, గ్రామ జీపీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతు రాజు కావాలంటే వరి వదిలి

# ఆయిల్ పామ్ సాగు వైపు మళ్లాలి





**-తెలంగాణ ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా**



**మహబూబ్ నగర్,19డిసెంబర్,తరంగాలు:**
ఆయిల్ పామ్ సాగు అవగాహన సదస్సు కు తెలంగాణ ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరయ్యారు.గురువారం కొత్తపల్లి మండలం నిడ్జింత గ్రామంలోని లక్ష్మీనారాయణ రెడ్డి ఆయిల్ పామ్ తోటలో పామ్ ఆయిల్ సాగు రైతులతో తెలంగాణ ఆయిల్ ఫెడ్ అధ్వర్యంలో జరిగిన ముఖాముఖి కార్యక్రమంలో డిప్యూటి కలెక్టర్ గరిమా నరోల,చైర్మన్ జంగా రాఘవ రెడ్డి పామాయిల్ సాగుతో ఉన్న లాభాలను రైతులకు వివరించారు.వరి సాగుతో రైతు నష్ట పోతున్నడని కనీసం పెట్టుబడి కూడా ఎల్లుబడి కాని స్థితి వరిసాగులో ఉన్న విషయం రైతులకు అనుభవలో ఉన్నదేనని కాబట్టి పామాయిల్ సాగుతో రైతుకు భవిష్యతు మంచిగా ఉండి ఆర్థికంగా బలోపేతమయ్యే అవకాశముందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యాధునిక టెక్నాలజీ, అన్ని వసతులతో కూడిన ఆయిల్ పామ్ ఫ్యాక్టరీలను ఉమ్మడి జిల్లా కేంద్రాలలో నిర్మించే ప్రతిపాదనలు ఉన్నాయని అందులో భాగంగా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కు కూడా ఆయిల్ మిల్ వస్తుందని చైర్మన్ జంగా రాఘవ రెడ్డి పెర్కొన్నారు.ఆయిల్ పామ్ ఫ్యాక్టరీలో నూనె ఉత్పత్తి చేయడమే కాదు.. రిఫైనరీని పెట్టి ఫైనల్ ప్రొడక్ట్‌ను ఇక్కడ నుంచే నేరుగా మార్కెట్‌లోకి పంపడం జరుగుతుందని అందువల్ల రైతుకు కార్పోరేషన్ కు లాభాలు వచ్చి మెరుగైన ధర వచ్చేలా ప్రయోజనం ఉంటుదన్నారు.పామాయిల్ సాగు వల్ల అనుమానాలు అక్కర లేదు.దేశానికి ఏడాదికి కోటి టన్నుల ఫామాయిల్ అవసరముందని కానీ 3 లక్షల టన్నులే అందుబాటులో వుందన్నారు.మిగతాది మలేషియా, ఇండోనేషియా వంటి ఇరత దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నట్లు జంగా రాఘవరెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వంపై కూడా ఆయిల్ పామ్‌కు మెట్రిక్ టన్నుకు కనీసం రూ.20 వేలు పైగా ధర వచ్చేల మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ద్వారా రాష్ట్ర ప్రభుత్వము కేంద్రం పై ఒత్తిడి పెంచి రైతు కు న్యాయం జరిగేలా కృషి చేశామన్నారు.భవిష్యత్ కూడా పామాయిల్ రైతు కు లాభాలు వచ్చే అవకాశముంది తప్పా నష్టం వచ్చే పరిస్థితులు లేవన్నారు. అందుకోసం రైతు ప్రభుత్వంగా మా ప్రభుత్వం రైతుకు అండగా ఉంటుదన్నారు. పామాయిల్ రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని కార్పోరేషన్ ఎప్పటికపుడు అందుబాటులో వుండి రైతుల సమస్యలు, అనుమానాలను తొలగిస్తామన్నారు. అందుకు అధికారులు ఫీల్డ్ లో నిరంతరం వుండి రైతులతో మెరుగైన సంబంధాలు ఏర్పర్చుకోవాలని అధికారులకు సూచించారు.ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్‌కు చెందిన అధికారులు రైతులకు కావాల్సిన సూచనలు సలహాలు ఇవ్వాలని ఫీల్డ్‌ఆఫీసర్లకు సూచించారు.అనతంరం సమీపంలో ఉన్న ఆయిల్ ఫాం నర్సరీ ని చైర్మన్ రాఘవరెడ్డి ఆయిల్ ఫెడ్ అధికారుతో కలిసి సందర్శించారు. నర్సరీ మొక్కలను పరిశీంచారు.అనంతరం అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో ఆయిల్ ఫాం సాగు విస్తరణ పెంచాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శ్రాస్తవేత్త సురేష్, జనరల్ మెనేజర్ సుధాకర్ రెడ్డి,రాజశేఖర్ రెడ్డి, హెచ్.ఆర్ మెనేజర్ సత్యనారాయణ,స్థానిక ఆయిల్ పామ్ సిబ్బంది పాల్గొన్నారు.

# పార్లమెంటులో అంబేద్కర్ ను అవమానించడం అంటే గర్భగుడిలో దేవున్ని అవమానించడమే

**-ఈ దేశంలో అణగారిన వర్గాలకు అంబేద్కర్ దేవుడు కంటే ఎక్కువ**
**-అమిత్ షా వ్యాఖ్యలతో బిజెపి,ఆర్ఎస్ఎస్ గుట్టు రట్టు**



**కేసముద్రం,డిసెంబర్ 19, (తరంగాలు)**
పార్లమెంటు సాక్షిగా ఏ రాజ్యాంగం ప్రకారం అయితే దేశం నడుస్తుందో ఆ రాజ్యాంగాన్ని రచించడానికి తన శక్తిని ధారపోసి,తన ఆరోగ్యం పాడవుతున్న లెక్కచేయక ఈ దేశంలో ఉన్న విభిన్న వర్గాలను,విభిన్న కులాలను,విభిన్న మతాలను ఏకతాటిపై ఉంచే ప్రపంచంలో అతిపెద్దదైన దృఢ,అదృడ లిఖిత రాజ్యాంగాన్ని రచించిన భారతరత్న,ప్రపంచ జ్ఞాని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను అవమానించడం అంటే నిండు గర్భగుడిలో ఉండి దేవున్ని దూషించడం వంటిదేనని కేయూ జేఏసీ నాయకులు మందవిక్రమ్ అన్నారు.అమిత్ షా అంబేద్కర్ ను ఉద్దేశపూర్వకంగానే అవమానించినట్లుగా కనిపిస్తుందని,అలాంటి వ్యక్తి దేశ హోమ్ మినిస్టర్ గా ఉండి అలాంటి వ్యాఖ్యలు చేయడం అంబేద్కర్ అభిమానులను,ఈ దేశ బహుజన,అణగారిన వర్గాలను అభద్రత భావనకు గురి చేస్తున్నట్లుగా కనిపిస్తుందని అన్నారు.వాస్తవానికి ఈ దేశంలో అంబేద్కర్ ఎన్నో సంవత్సరాలుగా పీడింపబడుతున్న,అణచివేయబడుతున్న వారికి హక్కులను,అవకాశాలను రాజ్యాంగం ద్వారా కల్పించారని గుర్తు చేశారు.కేవలం రాజ్యాంగం ద్వారానే ఈనాటికి వారు ఇప్పుడిప్పుడే అభివృద్ధి పయనంలో నడుస్తున్నారనే దానికి ఎటువంటి అతిశయోక్తి లేదని అన్నారు.రాజ్యాంగం రాకముందు ఈ దేశంలో కొందరికి గుడిలోకి ప్రవేశించడానికి కూడా అర్హత లేదు అంటే వారిని ఏవిధంగా హింసించేవారో అర్థం చేసుకోవచ్చు అని అన్నారు.సాక్షాత్తు ప్రధానమంత్రి మోడీ కూడా నేను బీసీ ప్రధాని అయ్యాను అంటే అది రాజ్యాంగం ద్వారానే అయ్యానని అన్నాడు అంటే రాజ్యాంగం,అంబేద్కర్ యొక్క ప్రాముఖ్యతను అర్థం చేసుకోవచ్చని అన్నారు.అలాంటిది అమిత్ షా అంబేద్కర్ ను అవమానపరిచే విధంగా మాట్లాడడంతో బిజెపి,ఆర్ఎస్ఎస్ రాజ్యాంగంపై,అంబేద్కర్ పై కుట్ర తేట తెల్లమైందని అన్నారు.అమిత్ షా తాను చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకొని బేషరతుగా క్షమాపణ చెప్పాలని లేనియెడల బిజెపి,మోడీ అమిత్ షాను మంత్రి పదవి నుండి భర్తరఫ్ చేసి బిజెపి పార్టీ నుండి సస్పెండ్ చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.

# మన్నెంలో మహా ఘనుడు నిరుపేదలకు బట్టల పంపిణీ

**-అల్లూరి సీతారామరాజు జిల్లాలో నిరుపేదలకు సహాయం,**
**-పి డి ఎస్ ఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ ను అభినందించిన పెద్దాడ యోహాను గారు.**



**కేసముద్రం, డిసెంబర్ 19, (తరంగాలు)**
మన్యంలో మహా ఘనుడు ప్రోగ్రామ్ ద్వారా రెండు సంవత్సరాలుగా అటవీ ప్రాంతంలోని మారుమూల గ్రామాలలో నిరుపేదలకు పిడిఎస్ఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పెద్దడ యోహాను గారి ఆధ్వర్యంలో అధ్యక్ష కార్యదర్శులు బనిశెట్టి వెంకటేష్ విజయ లు విద్యార్థులకు అక్కడి నిరుపేద ప్రజలకు, బట్టలు, దుప్పట్లను, నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిల్ ,సంధిస్తూ సహాయ సహకారం చేస్తూ ఉండగా బుధవారం అల్లూరి సీతారామరాజు జిల్లాలోని అడ్డతీగల రంపచోడవరం మండల లోనీ గోడ్లడ ,లోతు వారి వీధి, రాజుపాలెం చేనే పాకులు గుండోలు వెంకట్ బొడ్లంక 10 గ్రామాలలో సంచరిస్తూ అక్కడి ప్రజలకు కావలసిన సహకారాలు అందిస్తూ ,శుభ్రత మంచినీటిని వేడి చేసుకుని తాగడం, మత్తు పానీయాలకు దూరంగా ఉండటం వివిధ అభివృద్ధి కార్యక్రమాలు వాళ్ళ ని చైతన్య పరుస్తూ వారికి దుప్పట్లు టీషర్ట్స్ బట్టలను అందజేయడం జరిగినది, కుర్న రమేష్ ,తుమ్మ సురేష్ మాకు సహకరించగా,యోహాన్ ,రవీందర్ నాయకులు, మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థ ద్వారా సేవా కార్యక్రమాలు చేపడుతున్న అభినందిస్తూ వీర్ని ఆ దేవుడు దీవించాలని అన్నారు ఆ సంస్థ ప్రతినిధులు బనిశెట్టి వెంకటేష్ విజయ మాట్లాడుతూ, ఆ దేవుని దయ ప్రజల దీవెనలు మాకు ఎల్లప్పుడు కావాలని ,మేము ప్రపంచమంతా దేవుని దయతో సేవా కార్యక్రమాలు చే పడతామని, ప్రజలను చైతన్య పరుస్తూ మత్తు పానీయాలకు దూరం చేస్తూ, శుభ్రతను ,సత్ప్రవర్తన ను, అలవాటు చేయడం చీకటిలో నుండి వెలుగులోకి నడిపించడమే మాధ్యమని అన్నారు, ఈ కార్యక్రమంలో శైలేష్ అరవింద్ జయరాజ్ సామెల్ కిరణ్ బాలకృష్ణ రంపచోడవరం సాగర్ దివ్య జాన్ జయశ్రీ గ్రేసీ జ్యోతి దివ్య జాన్ తదితరులు పాల్గొన్నారు.